పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 45 శనివారం 16-5-2026 పేజీలు 12 వెల 5/-

# పోక్సో కేసులో నిందితులు శిక్ష నుంచి తప్పించుకోలేరు

## సీఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్



**హైదరాబాద్, మే15 మీడియా టుడే**
మహిళలపైన నేరాలను తమ ప్రభుత్వం నియంత్రించిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసులో 8వ తేదీ రాత్రి బాలిక తల్లి పేట్ బషీరాబాద్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. 9వ తేదీన విచారణ ప్రారంభించి కేసు పెట్టామని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో మొత్తం 10 కార్యక్రమాలకు హాజరయ్యారని అన్నారు. ఆయన భద్రత కోసం 10 వేల మంది పోలీసులు పనిచేశారని చెప్పారు. 11వ తేదీన సెక్షన్లు సవరించి వెంటనే నోటీసులు జారీ చేశామని తెలిపారు. బండి భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు. ఫిర్యాదులను బేరీజు వేసుకుని అమ్మాయి స్టేట్‌మెంట్‌ను తీసుకొని నోటీసులు ఇచ్చారని తెలిపారు. తొందరపడితే 1000 మంది పోలీసులను తీసుకుని ఇంటి మీద పడ్డారని అంతా విమర్శలు చేసేవారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సినిమా వాళ్లు, రాజకీయ నాయకులు ఎవరైనా తనకు మినహాయింపులు లేవని స్పష్టం చేశారు. బాలిక కేసులో ఎలాపడితే అలా చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. బండి సంజయ్‌కి తాను సహాయం చేస్తే పోక్సో కేసు పెట్టం కదా..? అని ప్రశ్నించారు. పోక్సో కేసు పెట్టామంటేనే తన కమిట్‌మెంట్ ఏమిటో తెలుస్తుంది కదా..? అని నిలదీశారు. హోంమంత్రిగానే కాకుండా ముఖ్యమంత్రిగా చర్యలు తీసుకోవడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కేసులో ఐదు టీంలు పనిచేస్తున్నాయని వివరించారు. బండి సంజయ్ ఇంటికి పోలీసులు నోటీసులు ఇవ్వడానికి వెళ్లారని.. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది ఇంటికి వెళ్లారని తెలిపారు. బండి సంజయ్‌కి, బీఆర్ఎస్‌లకి మధ్య ఎక్కడ చెడిందో తనకు తెలియదని విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పుడు పోలీసు ఆఫీసర్ కాదని చెప్పారు. పోక్సో కేసు పెడితే బెదిరించినట్లా లేక బాదితురాలి పక్షాన ఉన్నట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్, బండి సంజయ్‌కి మధ్య ఏముందో తనకు తెలియదని అన్నారు. చట్టప్రకారం నిందితులను శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కేసు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని తెలిపారు. ఏ చిన్న తప్పు చేసినా పిల్లల జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. అమ్మాయికి రెండు బర్త్ సర్టిఫికెట్స్ ఉన్నాయని.. వాటన్నింటిని పోలీసులు విచారించాలి కదా..? అని ప్రశ్నించారు.

**నిందితులు తప్పించుకోలేరు..**
ఒకరోజు ఆలస్యమైన శిక్ష నుంచి నిందితులు తప్పించుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను జైల్లో పెట్టిన మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం పట్ల తాను కఠినంగా వ్యవహరించానా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ విలీనాన్ని బండి సంజయ్ వ్యతిరేకించారని కోపమా..? అని అడిగారు. తాను సత్రం నడపటం లేదని.. ప్రభుత్వాన్ని నడుపుతున్నానని చెప్పుకొచ్చారు. వందశాతం బాదితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని.. తప్పు చేసిన వారిని శిక్షిస్తామని స్పష్టం చేశారు. డిసెంబర్‌కు ముందే జరిగిన ఘటనపైనే బాధితురాలి ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. నాలుగు నెలలు వెనక్కు వెళ్లి అప్పటి ఘటనలను విచారించాలంటే సమయం పడుతుందని చెప్పారు. కుమారుడు విషయంలో బండి సంజయ్ తీరు నైతికంగా తప్పు అని తెలిపారు. బండి భగీరథ్ ధైర్యంగా ఈకేసు ఎదుర్కొవాలని అన్నారు. కొడుకును తీసుకువచ్చి బండి సంజయ్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు. నోటీసు సమయంలో స్పందించకపోతే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. వ్యవస్థలను పట్టాలెక్కించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా పర్యటనలకు వెళ్తున్నానని అన్నారు. నిధుల సమీకరణపైన ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని తెలిపారు. జడ్పీటీసీగా ఉన్నప్పుడు ఏ ఇంట్లో ఉన్నానో ముఖ్యమంత్రి అయ్యాక కూడా అదే ఇంట్లో ఉన్నానని స్పష్టం చేశారు. కష్టపడ్డ నాయకులకే నామినేటేడ్ పోస్టులు ఇస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇంట్లో ఉండే వెడ్మ బొజ్జుకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామని ప్రస్తావించారు. రూపాయి చేతిలో లేని మందుల సామెల్ లాంటి సామాన్యులకి టికెట్ ఇస్తే 50 వేల మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ కుటుంబం, శ్రీకాంతాచారి కుటుంబం, కోదండరాం, ఆకనూరి మురళీ ఇలా అందరిని గుర్తుపెట్టుకుని పదవులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతం చేశామని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామని అన్నారు. ఎవరు అడ్డువచ్చినా మూసీని ప్రక్షాళన చేస్తామని తేల్చిచెప్పారు. డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు విధిస్తామని స్పష్టం చేశారు. ప్రధానిగా మోదీ, ముఖ్యమంత్రిగా తాను అధికారిక కార్యక్రమంలో మాట్లాడానని తెలిపారు. కేంద్రంతో ఆనాటి సీఎం కేసీఆర్ ఏనాడు కలిసి రాలేదని అన్నారు. నిధుల కోసం తమతో కలిసి రావాలని ప్రధాని మోదీ అడిగారని ప్రస్తావించారు. ప్రభుత్వాల సహకారం గురించి మాత్రమే మాట్లాడారని చెప్పారు. రాజకీయాల్లో తన కమిట్‌మెంట్ గురించి ప్రధాని మోదీకి తెలుసునని చెప్పుకొచ్చారు. మైక్‌ల ముందే తాము మాట్లాడుకున్నామని.. రహస్యం ఏం లేదని తేల్చిచెప్పారు. కేంద్రంతో కలిసి రమ్మని తెలంగాణ ప్రభుత్వాన్ని మోదీ కోరారని ప్రస్తావించారు. తనకు డిమాండ్ ఉందని అనుకున్నా.. తనకు ఇబ్బంది లేదని చెప్పారు. దేశంలో తనకు డిమాండ్ ఉందని.. తెలంగాణ ప్రజలకు గౌరవం ఇదని తెలిపారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో తాను పనిచేస్తానని అన్నారు. సోనియాగాంధీ లేకుంటే వేయ్యేళ్లయినా తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. తాను కాంగ్రెస్‌లో చేరినప్పుడు అధికారంలో లేదని.. తన మనసుకు నచ్చినట్లు చేస్తానని తెలిపారు. అవకాశాల కోసం అవకాశవాదీగా మారనని స్పష్టం చేశారు. నిబద్ధతతో పార్టీలో చేరాననే గాంధీ కుటుంబం తనకు ఈ అవకాశం ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో కీలక నిందితుడి అరెస్టు



**ఢిల్లీ, మే 15 మీడియా టుడే**
నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ప్రొఫెసర్ పి.వి. కులకర్ణిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అరెస్టు చేసింది. నిందితుడిని పుణెకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తరఫున పరీక్ష ప్రక్రియలో కొన్నేళ్లుగా కులకర్ణి పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాలను పొందే అవకాశం ఆయనకి దొరికింది. ఏప్రిల్ చివరి వారంలో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సహాయంతో పేపర్ లీక్ కుట్రకు పాల్పడినట్లు సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలోని పుణెలో తన నివాసంలో ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ తరగతులను కులకర్ణి నిర్వహించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. మనీషా సహాయంతో పలువురు విద్యార్థులను సమీకరించి వారికి రహస్యంగా కోచింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు ఆరోపించారు. ఈ తరగతుల్లోనే ప్రశ్నలు, సరైన జవాబులను విద్యార్థులకు చెప్పారని అధికారులు తెలిపారు. ఆ ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రాల్లో వచ్చాయని వెల్లడించారు. దీంతో మే 14న మనీషాను అరెస్టు చేయగా.. నేడు కులకర్ణిని అరెస్టు చేశారు. కాగా, ఈ కేసుకు సంబంధించి జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, అహల్యానగర్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఏడుగురిని సీబీఐ అరెస్టు చేసింది. వారిలో ఐదుగురిని ఇప్పటికే కోర్టులో హాజరుపర్చగా.. ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. గురువారం అరెస్టయిన మిగిలిన ఇద్దరు నిందితులను ట్రాన్సిట్ రిమాండ్ నిమిత్తం పుణెలోని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ కోసం ఆ ఇద్దరినీ ఢిల్లీకి తరలించనున్నారు.


### ఇంధనం పొదుపు చర్యలపై సుప్రీం కీలక నిర్ణయం..

**వారంలో రెండుసార్లు విచారణ**

**న్యూఢిల్లీ,మే 15 మీడియా టుడే** ప్రస్తుత పెట్రోలియం సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంధన పొదుపు చర్యలపై నిర్దిష్టమైన రోజుల్లో వర్చువల్ తరహాలో కోర్టు ప్రొసీడింగ్స్ జరపనున్నట్టు ప్రకటించింది. అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం ప్రకారం, ప్రతి సోమ, శుక్రవారాల్లో సుప్రీంకోర్టులో వర్చువల్ విచారణ జరుగనుంది. తక్కిన మూడు పనిదినాల్లో హైబ్రిడ్ మోడల్ (ముఖాముఖీ తరహా)లో విచారణ చేపడుతుంది. ప్రస్తుత ఇంధన సంక్షోభ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని సీజేఐ సూర్యకాంత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతవరకూ కోర్టు ప్రొసీండింగ్స్‌ను ఫిజికల్ అప్పియరెన్స్, వర్చువల్ తరహాలో సుప్రీంకోర్టు నిర్వహిస్తోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఇటీవల జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వర్క్ ఫ్రమ్ హోం చర్యలు, ఇంధన పొదుపు చర్యలకు సంబంధించిన తగిన సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా నిర్ణయం తీసుకుంది.

### ఫ్యాక్షన్ రాజకీయాలు తట్టుకుని ఇక్కడివరకొచ్చా..

**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**




**అమరావతి, మే 15** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు సీఎం విజయ్‌తో పోల్చి తనను వైసీపీ నేతలు విమర్శలు చేయడంపై పవన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. దశాబ్దం కాలం పాటు నలిగిపోయి, ఫ్యాక్షన్ రాజకీయాలు తట్టుకుని ఇక్కడి వరకు వచ్చామని వ్యాఖ్యానించారు. ఈ మధ్యన పక్క రాష్ట్రంలో ఒక వ్యక్తి పార్టీ పెట్టి సీఎం అవగానే తనతో పోలిక పెట్టారని తెలిపారు. ఊర్లో పెళ్లికి ఏదో హడావుడి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మన ఊర్లో పెళ్లి జరుగుతుంటే. చిన్నపిల్లలు పరుగులు పెడుతుంటారని.. అలా ఉంది వారి ప్రచారమని ఎద్దేవా చేశారు. ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులు వేరని.. అక్కడి పరిస్థితులు వేరని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 2019లో తాను పోటీ చేస్తే రెండు చోట్లా ఓడించారని.. దీంతో తనతో ఉన్న నాయకులు వెళ్లిపోయారని ప్రస్తావించారు. పొంతన లేని పోలికలు పెట్టి.. ప్రచారం చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. కమ్యూనిస్టులు పార్టీ పెట్టి ఎన్నో దెబ్బలు తిని నిలబడ్డారని ప్రస్తావించారు. అదేవిధంగా ఒక రాజకీయ పార్టీ నడపడం అంటే అంత ఈజీ కాదని తెలిపారు. 2007 నుంచి 2018 వరకు దశాబ్దం పాటు తాను ఇబ్బంది పడ్డానని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. దెబ్బతినకుండా ఏదీ రాదని.. 2024కి అధికారంలో భాగస్వామ్యం అయ్యామని తెలిపారు. ఈరోజున అందరూ తనను వదిలేసినా.. తాను పార్టీని ముందుకు తీసుకెళ్తున్నానని స్పష్టం చేశారు. కార్యకర్తల నుంచి బలమైన నాయకత్వం తనకు రావాలని కోరుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## నీట్ విద్యార్థులది వ్యవస్థ చేసిన హత్య..


### మోదీ ప్రభుత్వంపై రాహుల్ ధ్వజం



**న్యూఢిల్లీ: మే 15 మీడియా టుడే**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గోవాలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారు' అని ఆందోళన వ్యక్తం చేశారు.2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ, ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని అన్నారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని ధ్వజమెత్తారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. 'మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు' అంటూ మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని (్రావీ ఛ్ఖుతీవఅఏతీఖు వీశీఱ) ఉద్దేశించి, 'మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలి?' అని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 'ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం' అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### వాళ్లు బొద్దింకల్లా వ్యవస్థపై దాడి చేస్తున్నారు

**సీజేఐ అసహనం**



**న్యూఢిల్లీ, మే 15 మీడియా టుడే**
కొంతమంది నిరుద్యోగ యువతను బొద్దింకలతో సీజేఐ సూర్యకాంత్ పోల్చారు. వాళ్లు మీడియా, సామాజిక మాధ్యమం, ఆర్టీఐ కార్యకర్తల్లా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది హోదాను కోరుతున్న ఒక న్యాయవాదిని సీజేఐ మందలిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థపై దాడి చేస్తున్న పరాన్నజీవులు సమాజంలో ఉన్నారని, వారితో చేతులు కలపాలనుకుంటున్నారా అని పిటిషనర్‌ను (న్యాయవాది) నిలదీశారు. సీనియర్ అడ్వకేట్‌ల హోదాకు సంబంధించిన మార్గదర్శకాలపై జాప్యం జరుగుతున్నందున ఢిల్లీ హైకోర్టుకు అదేశాలివ్వాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. దీనిపై విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. 'సీనియర్ అడ్వకేట్ హోదా అనేది కోర్టు ప్రసాదించే విశిష్ట గౌరవం. పిటిషన్లతో వాటిని సాధించుకోలేరు' అని సీజేఐ అన్నారు. ఫేస్‌బుక్‌లో పిటిషనర్ వాడిన భాష, పోస్టులు తాము గమనిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవస్థపై దాడి చేస్తున్న కొందరు పరాన్నజీవులతో మీరు చేతులు కలపాలనుకుంటున్నారా అని పిటిషనర్?ను సూటిగా ప్రశ్నించారు. 'సీనియర్ హోదాను మీకు తప్ప ప్రపంచంలో ఎవరికైనా ఇవ్వవచ్చు. హైకోర్టు మీకు ఆ హోదా ఇచ్చినా మీ ప్రవర్తన చూసి మేము దానిని పక్కనపెడతాం' అని స్పష్టం చేశారు. కొందరి లా డిగ్రీల ప్రామాణికతపై కూడా తమకు అనుమానాలున్నాయని, దీనిపై సీబీఐ విచారణకు తగిన కేసు కోసం చూస్తున్నామని కూడా సీజేఐ పేర్కొన్నారు. దీనిపై ఓట్లు మాత్రమే కోరుకునే బార్ కౌన్సిల్ కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సీజేఐ వ్యాఖ్యలతో పిటిషనర్ క్షమాపణ చెప్పుకుంటూ పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి కోరారు. అందుకు కోర్టు అనుమతించింది.

### కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం..

**బ్రిడ్జిపై నుంచి పడిన ట్రాక్టర్.. ఆరుగురి మృతి**

**న్యూఢిల్లీ, మే 15 మీడియా టుడే**
కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునీరాబాద్ సమీపంలో బ్రిడ్జిపై వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కిందపడటంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు ఓ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ట్రాక్టర్ కిందకు పడిపోయిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 10 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేపట్టారు.

### నాంపల్లి రైల్వే స్టేషన్‌లో అగ్ని ప్రమాదం..

**హైదరాబాద్-జైపూర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు**

**హైద్రాబాద్, మే 15 :మీడియా టుడే**
హైదరాబాద్‌లోని నాంపల్లి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. హైదరాబాద్-జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. రెండు ఏసీ కోచుల్లో మంటలు చెలరేగాయి. బీ1, బీ2 ఏసీ కోచుల్లో మంటలు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, ఆలోపే రెండు కోచులు చాలావరకు దగ్ధమయ్యాయి. అయినప్పటికీ మంటలు ఇతర కోచులకు వ్యాపించకుండా సిబ్బంది మంటలను ఆర్పేస్తున్నారు. రైలు బయల్దేరడానికి కొద్ది సేపటి ముందు ఈ ప్రమాదం జరిగింది. రైల్వే అధికారుల సమాచారం ప్రకారం.. నాంపల్లి రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న హైదరాబాద్-జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సాయంత్రం 6.45 గంటలకు మంటలు చెలరేగాయి. బీ1, బీ2 అనే టైర్--3 ఏసీ కోచుల్లో ఈ మంటలు అంటుకున్నాయి. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం కలగలేదు. ఎవరూ గాయపడలేదు. అగ్నిప్రమాద సమయంలో కోచులలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద



ప్రమాదం తప్పింది. సాయంత్రం 7.50 గంటలకు రైలు బయల్దేరాల్సి ఉంది. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గురైన కోచులను రైలు నుంచి విడదీశారు. వాటిని పరిశీలించి అగ్నిప్రమాదానికి గల కారణాలను తెలుసుకోనున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో స్టేషన్‌లోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.


# మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిన మోదీ(బీ జె పి) ప్రభుత్వం

## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీసెల్,, పెట్రోల్ ధరలు పెంచి మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని,ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారిన డీసెల్, పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ నూతి.అదే విధంగా నీట్ ప్రశ్నా పత్రాలు లీకీజీ మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు.ప్రశ్నా పత్రాల లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో యువత భవితవ్యం పై ప్రభావం పడుతున్నదని,26 లక్షల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాల కోర్చి పిల్లలను చదివించారని, వారి ఆశలు నిరాశల చేసి దేశ విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మార్చారని భవిష్యత్ లో తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# శాతవాహన డిగ్రీ కోర్సులకు పరీక్ష రుసుము నిర్ధారణ




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 15 :**
శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలలకు బి.ఏ, బి.బి.ఏ, బి.కాం., బి.ఎస్సి., ఒకటవ, రెండవ, మూడవ,నాల్గవ, ఐదవ , ఆరవ సెమిస్టర్ (=-16) పరీక్ష ఫీజును విడుదల చేసింది. వన్ టైం బ్యాక్ లాగ్ విద్యార్థుల కొరకు ప్రత్యేకముగా టైమ్ బార్ పరీక్షలు జూలై / ఆగస్టు లో జరుగుతాయని పరీక్ష రుసుము ప్రతి సెమిస్టర్ ప్రాసెసింగ్ రుసుము 2500 మరియు ప్రతి సబ్జెక్టు పేపర్కి 2000 రుసుము నిర్ధారించారని ఫీజు సంబంధిత కళాశాలలో 20-06-2026 లోపు కట్టవలసిందిగా తెలిపారు.ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైటు లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా పరీక్షలనియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు.

# పోక్సో నిందితుడు బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేయాలి

## బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి.




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పి ఓ డబ్ల్యూ ,పి వై ఎల్ పిడిఎసు యు ,ఇఫ్ట్ ,ఏ ఐ కె ఎం ఎస్ ఆధ్వర్యంలో సరిత క్లినిక్ సెంటర్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్ పై కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ఫోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు పిఓడబ్ల్యు, పివైఎల్, పిడిఎస్యు, ఐఎఫ్టియు ,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను సరిత క్లినిక్ సెంటర్లో దహనం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ ఐకమ్స్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ మైనర్ బాలికను ప్రలోభ పెట్టి అఘాయిత్యానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ని ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇదే నేరానికి సామాన్యులు వడిగడితే ఆఘ మేఘాల మీద అరెస్టు చేయడం లేదా ఎన్కౌంటర్ చేయడం లాంటి చర్యలకు పాల్పడే పోలీసు యంత్రాంగం కేంద్రమంత్రి తనయుడి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉంటుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అత్యాచార నేరస్తున్ని రక్షించడానికి రాసి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే నిరసన వ్యక్తం చేసిన వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని వారు విమర్శించారు. కేసును మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధితులను పిలిపించుకొని బెదిరించాడని, తన కుమారుడి రక్షణ కోసం నేరాన్ని మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని అధికారంలో ఉన్నటువంటి వారి యెడల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. బండి భగీరథ్ ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాముల మోహన్ రావు పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరి ప్రసన్న శ్రీకాంత్ జానారెడ్డి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ ఐక్య గర్జనమహా ర్యాలీ



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మే 15)**
గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మరియు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం దేవాలయ స్థల సేకరణకు గూడూరు చంద్రగూడెం గౌడ కుల మహిళలు పురుషులు యువ నాయకులు ఏకతాటిపై ఐక్యతతో తాటి ఆకులను పట్టుకొని గూడూరు నగరవీధుల్లో ర్యాలీగా సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు కి, అలాగే ఎమ్మార్వో ఆఫీస్ లో డిప్యూటీ తాసిల్దార్ కోమల ని కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు చంద్రగూడెం గౌడ అధ్యక్షులు మెరుగు మల్లయ్యగౌడ్ సమ్మెట సాంబయ్యగౌడ్ గౌడ పెద్ద మనుషులు మెరుగు కేదారి పానుగంటి వీరస్వామిగౌడ్ సమ్మెట సుధాకర్ గౌడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్ ఉపాధ్యక్షులు పానుగంటి రామకృష్ణ గౌడ్ గౌరవ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు గౌడ్ మరియు పానుగంటి అజయ్ గౌడ్ పూజారి సందీప్ గౌడ్ గోపగాని యాదగిరి గౌడ్ బత్తిని శంకర్ గౌడ్ తాళ్లపల్లి రవీందర్ గౌడ్ బాలగోని శ్రీధర్ గౌడ్ సమ్మెట వెంకటయ్య గౌడ్ చెవుబోతుల దాసు గౌడ్ గోపగాని సాలయ్య గౌడ్ మెరుగు సుదర్శన్ గౌడ్ తండ శ్రీహరి గౌడ్ సమ్మెట రఘు గౌడ్ సమ్మెట చాణక్య గౌడ్ కోల రంజిత్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర రమేష్ గౌడ్ మెరుగు రాజు బొల్లికొండ రాజు భీమ గాని వేణు గౌడ్ వెలికట్టే జయంతి గౌడ్ సమ్మెట ప్రభాకర్ గౌడ్ సమ్మెట స్వామి గౌడ్ బుర్ర అజయ్ గౌడ్ రామ గోని రాము గౌడ్ మంద వెంకన్న మెరుగు కృష్ణ గౌడ్ బూరగాని సాయిబాబా గౌడ్ పుల్లూరు భాస్కర్ గౌడ్నలమాస సందీప్ గౌడ్ పుల్లూరు శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం

## కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 15 :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## నిరుద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి.

### జిల్లా గ్రంథాలయం అభివృద్ధికి కృషి - లైబ్రరీ డే లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 15)**
గ్రంథాలయంలోని పత్రికలు పుస్తకాలను పాఠకులు విద్యార్థులు నిరుద్యోగులు చదివి సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శుక్రవారం లైబ్రరీ డే సందర్భంగా గద్వాలలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు లైబ్రరీలో వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు నిరుద్యోగులకు అవసరమైన అప్డేట్ పుస్తకాలను తెప్పిస్తామన్నారు. విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పడి తమకు కావాల్సిన పుస్తకాల లిస్ట్ రాసి ఇవ్వాలన్నారు గ్రూప్స్ బ్యాంకింగ్ టీచర్ తదితర ఉద్యోగాలకు సాధన చేస్తున్న నిరుద్యోగులు పక్కా ప్రణాళికతో లక్ష్యాలకు అనుగుణంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు.ఒకే నోటిఫికేషన్ కోసం కాకుండా నిరుద్యోగులు తాము చదివిన కోర్సులకు రిలేటెడ్ గా ఉండే ఇతర ఉద్యోగాల కోసం కూడా సాధన చేస్తే ప్రయోజనం ఉంటుందనీ సూచించారు. గ్రంథాలయ పక్కా భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని సమీపంలో ఉన్న పాత కోర్టు భవనంలోకి మార్చడానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయంను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నూతన భవన నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న నిధులేకాక ఎంపీ నిధులతో పాటు కలెక్టర్ నిధులను కూడా మంజూరు చేస్తామన్నారు.టాయిలెట్స్ ఫ్యాన్లు లైట్లు కంప్యూటర్స్ అప్డేట్ ఇంటర్నెట్ ఇన్వర్టర్ తదితర సమస్యలను పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చినందున పరిష్కరిస్తామన్నారు. మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉండడంతో అందుబాటులో ఉన్న నిధులతో త్వరలోనే



నిర్మిస్తామన్నారు. గ్రంథాలయంకు వచ్చే పాఠకులు తప్పనిసరిగా రిజిస్టర్లో సంతకాలు పెట్టాలని లైబ్రరీ మెంబర్షిప్ కార్డును తీసుకొని సద్వియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంథాలయంలోని వివిధ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ గ్రంథాలయ పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు స్కావెంజర్ ను నియమిస్తామన్నారు. సమీపంలోని నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు డీఈవో విజయలక్ష్మి లైబ్రేరియన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి.**

**బక్రీద్ పండగ నేపథ్యంలో చెక్ పోస్ట్ ల ద్వారా పశువుల అక్రమ రవాణాకు చెక్, సోషల్ మీడియా పై ప్రత్యేక దృష్టి.**

**రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. శ్రీ టి శ్రీనివాసరావు, ఐపియస్**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 15)**
నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఆర్థిక నేరాలు ఆన్లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రానున్న బక్రీద్ పండగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిద్దమైన చర్యలు తీసుకోవాలని చెక్పోస్టులలో 24 ళ 7 పూర్తి నిఘా పెట్టి ఇతర రాష్ట్రాల నుంచి వడ్లు మొక్కజొన్న లు రాకుండా అలాగే పశువుల అక్రమ రవాణా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు జిల్లాలోని అన్ని సర్కిల్స్ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు దర్యాప్తు నాణ్యత నేరాల నియంత్రణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చూసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నార కేసుల విచారణలో జాప్యం లేదా నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పెట్రోలింగ్ను మరింత బలోపేతం చేసి బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా ఎల్లప్పుడూ విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు ఆర్థిక నేరాలు ఆన్లైన్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు అక్రమ గంజాయి రవాణా మట్కా జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి దొంగిలించిన సొత్తును బాధితులకు అందించేందుకు కృషి చేయాలని సూచించారురోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.మండల కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పోలీసింగ్ను బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసు కోవాలని ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు.ఎస్హెచ్ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను గుర్తించాలని గ్రామ సభల తీర్మానాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.మే 27న బక్రీద్ పండగ జరగనున్న నేపథంలో అన్ని మండలాల ఎస్సైలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జాగ్రత్తలు తీసుకుంటూ మండలం లెవెల్లో సోషల్ మీడియాపై ప్రత్యేక నిగా ఉంచాలని అలాగే చెక్ పోస్టులలో పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని అవే కాకుండా వరి మొక్కజొన్న ధాన్యాలు ఇతర రాష్ట్రాల నుంచి మన జిల్లాలోకి రవాణా జరగకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్ డీఎస్పీ గద్వాల వై. మొగిలయ్య ఏ.ఆర్. డీఎస్పీ.టి నరేందర్ రావు, ఆర్ఐ లు అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ట్రాఫిక్ వింగ్ ఆర్.ఐ.జిల్లాలోని అన్ని పి.ఎస్.ల ఎస్సైలు ఇతర విభాగాలలో పనిచేసే ఎస్సైలు పాల్గొన్నారు.

# శాతవాహన కామర్స్ కళాశాలలో క్రమబద్ధ సాహిత్య సమీక్షపై కార్యశాల

## పరిశోధనలో పారదర్శకత శాస్త్రీయత అవసరం- ఆచార్య ఉమేష్ కుమార్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 15 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని కామర్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యా వారోత్సవాలలో" భాగంగా పరిశోధక విద్యార్థుల కొరకు క్రమబద్ధ సాహిత్య సమీక్ష కార్యశాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరికాంత్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనలలో భాగంగా ఉన్న సాహిత్యాన్ని క్రమబద్ధంగా శాస్త్రీయంగా సేకరించి దానిని ఒక క్రమపద్ధతిలో అంచనా వేయడానికి, పారదర్శకమైన ఫలితాలను తీసుకురావడానికి కావలసిన మెలకువలను నేర్చుకోవాలని దీనిలో భాగంగా పరిశోధకులు వివిధ రకాల ఆన్లైన్ డేటా బేస్ లను కూడా సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిశోధన చేయాలని తెలియజేశారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ఆచార్య పెద్దపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనలో భాగంగా డాటాను సమీకరించుకోవాలని దానిలో నాణ్యతను అంచనా వేసుకొని మేలైన పరిశోధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమబద్ధ సాహిత్య సమీక్ష కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి కీలక ఉపన్యాసం చేసిన పాండిచ్చేరి కేంద్రీయ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు డా. అమ్లోక్ సింగ్ మాట్లాడుతూ పరిశోధనల్లో పారదర్శకత అవసరమని దాని కొరకు తమ పరిశోధన అంశంపై విస్తృతమైన అన్వేషణ కలిగి ఉండాలని దానితో పరిశోధన పరిదిని,ఖాళీని గుర్తించవచ్చని దాని ఆధారంగా కొత్త పరిశోధనకు దిశానిర్దేశం చేసుకొని ఉత్తమమైన అన్వేషణతో సమీక్ష చేసుకొని ముగింపు నివేదికలను తయారు చేసుకొని, నాణ్యమైన




పరిశోధనలను చేయాలనీ దీని కోరకు క్రమబద్ధ సాహిత్యా సమీక్ష మెలకువలు విపులంగా నేర్చుకోవాలని తెలియజేస్తూ పరిశోధన విలువలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమం తెలంగాణ విద్యావారోత్సవాల సమన్వయ అధికారి డా. ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. కే పద్మావతి, డా. నజిముద్దీన్ మునావర్, డా. శ్రీవాణి కార్యశాల ఆర్గనైజర్స్ డా. కే తిరుపతి, డా. నరేష్, డా. మనోజ్ కుమార్, డా.శ్రీవిద్య, సావిత్రి అధ్యాపకులతో పాటు సుమారు 45 మంది పరిశోధక విద్యార్థులు పాల్గొని కార్యాచరణ విజయవంతం చేశారు.

# ఘనంగా మన "గ్రంథాలయ జ్ఞానోత్సవం"

**-పి. విజయ్ కుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిగ్రీ కళాశాల ఖమ్మం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల సందర్భంగా 15-05-2026 న ఎస్ ఆర్అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం, కళాశాల గ్రంథాలయంలో "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం" కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు, కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే గ్రంథాలయ ఆధునీకరణ మరియు పరిశుభ్రత, గ్రంథాలయ వినియోగాన్ని విస్తరించడం పై అవగాహన కల్పించడం అనే ముఖ్య ఉద్దేశ్యాలతో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ , కవి విమర్శకులు కళాశాల పూర్వ అధ్యాపకులు సీతారాం , , కొండపల్లి శేష ప్రసాద్ , మోదుగు వేలాద్రి , ప్రసేన్ మీడియా మిత్రులు అతిథులుగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పుస్తక రచయితల సన్మానం, పుస్తక విరాళ కార్యక్రమం, ఉత్తమ పాఠకుల సత్కారం, పత్రికా విలేకరుల గ్రంథాలయ యాత్రతో పాటు గ్రంథాలయ పరిశుభ్రత, ఆధునీకరణ, బార్ కోడింగ్ మరియు మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కళాశాల గ్రంథాలయంలో సుమారు 53 వేల పుస్తకాలు ఉన్నాయని, 20 కి పైగా మ్యాగజైన్ సబ్స్క్రిప్షన్ చేసినట్టు, వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ (ఓ ఎన్ ఓ ఎస్ ) ద్వారా 35 వేల ఈ-జర్నల్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకొని డౌన్లోడ్ చేసుకునే సదుపాయం ఉన్నట్లు, కళాశాలలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రిఫరెన్స్ మరియు టెక్స్ట్ బుక్స్ అందుబాటులో ఉన్నట్టు, కళాశాల గ్రంథాలయం ఇన్ఫ్లిబనెట్ ద్వారా గ్రంథాలయ ఆటోమేషన్ కు సోల్ 3.0 సాఫ్ట్వేర్ ని ఉపయోగించి పుస్తకాలను ఈ-డేటాబేస్ లో పొందుపరిచినట్టు పాఠకులు వాటిని డేటాబేస్ లో సెర్చ్ చేసుకునే విధంగా ఉన్నట్లు వివరించారు. గ్రంథాలయానికి ప్రత్యేకంగా వెబ్సైట్ ద్వారా విద్యార్థులకు అవసరమైన నోటిఫికేషన్లు ఉద్యోగ సమాచారం వివరాలను అందిస్తున్నట్లు వివరించారు. గ్రంథాలయంలో ప్రత్యేకంగా ఆడియో విజువల్ రూమ్ లో విద్యార్థులకు సెమినార్లు నిర్వహించుకోవడానికి ప్రత్యేక సదుపాయం ఉన్నట్లు తెలియజేశారు, కళాశాల గ్రంథాలయం ఉన్నతమైన, ఉత్తమ జ్ఞాన సంపదతో నిండి ఉందని వాటిని విద్యార్థులు సమృద్ధిగా వినియోగించుకోవాలని సూచించారు.గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విభిన్న అంశాలపై పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే, యు పి పి ఎస్ సి , ఎస్ఎస్సి తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను విద్యార్థులకు పరిచయం చేశారు.కళాశాల పూర్వ త్రైమాసిక మ్యాగజైన్ "స్పందన", 1962 నుండి 2011 వరకు గల వాటిని ప్రదర్శించారు, స్పందన మ్యాగజైన్ లో గల అప్పటి పూర్వ అధ్యాపకుల, విద్యార్థుల రచనలు, కళాశాల కార్యక్రమాలు, విద్యార్థి సంఘాల నాయకుల ఎన్నిక, విద్యార్థి సంఘాల కార్యదర్శి నివేదికలు, పూర్వ విద్యార్థుల కవితలు, పూర్వ విద్యార్థుల అకాడమిక్, స్పోర్ట్స్, కరికులం, ఆక్టివిటీస్ ఎంతో ఆకట్టుకున్నాయి, పూర్వ విద్యార్థులు అధ్యాపకులు ఆనాటి కళాశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.పుస్తక సమీక్ష కార్యక్రమంలో విద్యార్థులు తాము చదివిన పుస్తకాల గురించి విశ్లేషణాత్మకంగా వివరించారు. వారికి నచ్చిన పుస్తకం తమ ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని, విద్యాభివృద్ధిని ఎలా ప్రభావితం చేసిందో తెలియజేశారు. అలాగే రచయితల రచనా శైలి, కథన పద్ధతి, సామాజిక సందేశం వంటి అంశాలను సమగ్రంగా వివరించారు.కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు రచించిన పుస్తకాలకు విశేష గుర్తింపునిస్తూ రచయితలను ఘనంగా సన్మానించారు."పుస్తక విరాళం" అనే వినూత్న కార్యక్రమాన్ని సార్ ఆర్బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు ఇతరులు తమ వద్ద ఉన్న పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఆర్థికంగా పుస్తకాలు కొనుగోలు చేయలేని విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ గారు పేర్కొన్న "బుక్స్ అర్ ఫర్ యూస్ " అనే గ్రంథాలయ శాస్త్ర ప్రాథమిక సూత్రాన్ని ఈ కార్యక్రమం ద్వారా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. పూర్వ అధ్యాపకులు కవి సీతారాం , పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ రావు , బోటనీ అధ్యాపకురాలు సురేపల్లి ఇంద్రాణి పుస్తకాలను, పుస్తక విరాళానికి అందించారు. స్థానిక ఖమ్మం ప్రాంతానికి చెందిన పత్రికా విలేకరులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను గ్రంథాలయ యాత్రకు ఆహ్వానించారు. వారు గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పుస్తక విరాళ కార్యక్రమాలు మరియు ఆధునీకరణ చర్యలను ఆసక్తిగా పరిశీలించారు. గ్రంథాలయంలోని విలువైన సమాచారాన్ని సమాజానికి చేరవేయడానికి మీడియా ద్వారా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మంలో నిర్వహించిన "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం" కార్యక్రమం విద్యార్థుల్లో పఠన సంస్కృతిని పెంపొందించడమే కాకుండా గ్రంథాలయ పరిశుభ్రత, ఆధునీకరణ, డిజిటల్ నిర్వహణ మరియు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా దోహదపడింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ.ఎల్.ఎం శాస్త్రి, శ్రీ సిహెచ్ శ్రీనివాస్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సునంద, కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ పి. విజయ్ కుమార్, లైబ్రరీ కమిటీ మెంబర్స్ డాక్టర్ బి వీరబ్రహ్మం, డాక్టర్ జి వీరన్న, కే రవికుమార్, కే మధు, డాక్టర్ కే కార్తీక్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ బి శ్రీనివాస్, డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పత్రికా విలేకరులు, లైబ్రరీ స్టాఫ్ నెంబర్స్ వెంకటలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - (LIC)లియాఫి యూనియన్**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 15)**

జోగులాంబ గద్వాల జిల్లాలో ని ఎల్ఐసి కార్యాలయంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC)లియాఫి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యం పై ఆహ్వాన సదస్సు కార్యక్రమాని కి డాక్టర్ కె.మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తినే ప్రతి ఆహారంలో ఎంతో కొంత కాలుష్యమై ఉన్నది.మనం అప్పుడప్పుడు మన బాడీ రీసైక్లింగ్ లాగా మన బాడీ చెకప్ ప్రతి మూడు నెలలకు ఒకసారి చేసుకోమని సూచించారు మన గుండె ఊపిరితిత్తులు కాలేయం ఆరోగ్యంగా ఉంచు కోవాలన్నారు బయట జంక్ ఫుడ్లను తినడం మాను కోవాలన్నారు ఆఫీసులలో ఫస్ట్ ఫ్లోర్ సెకండ్ ఫ్లోర్ థర్డ్ ఫ్లోర్ అంటూ చాలా ఉంటాయి వాటిలో ఎంప్లాయిస్ పనిచేస్తుంటారు అక్కడకు వెళ్లి పని చేయాలంటే సులువైన మార్గం వెతుక్కుంటారు అదే లిఫ్ట్ ద్వారా వెళ్తారు అది కాకుండా మెట్ల ద్వారా వెళ్లాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామం చేయాలని మైదా పిండి పదార్థాలు తినకూడదని ఆరోగ్యానికి హానికరమని మనం తాగే నీళ్లు ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కాకుండా రాగి బాటిల్ స్టీల్ వాటర్ బాటిల్ లో గాని వాడడం మంచిదని తెలియజేశారు.ఐసీఈయు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమానికి పిలవగానే వచ్చినటువంటి డాక్టర్ కె మోహన్ రావు కి ఆఫీస్ స్టాఫ్ అందరి తరపున అభినందనలు తెలియజేశారు ఈ రోజుల్లో వైద్యం అంటేనే డబ్బుతో కూడుకున్న వ్యవహారం ఆస్పత్రులకు వెళ్లాలంటే ఎంతో కొంత డబ్బులు జేబులో వేసుకొని వెళ్లాల్సిన రోజులు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి అనీ అన్నారు ఎల్ఐసి లీయాపి ఏజెంట్ మిత్రులు ఆహ్వానం మన్నించి ఎంతో అమూల్యమై న సమయాన్ని డాక్టర్ గారు వదిలిపెట్టి మన ఆఫీసులో పనిచేసేటువంటి ఏజెంట్ మిత్రుల కోసం వారి కుటుంబాల ఆరోగ్యం బాగా ఉండాలని ఉద్దేశంతో ఉచితంగా అన్ని రకాల జబ్బులకు సలహాలు ఇవ్వడం నాకు చాలా



ఆనందం అనిపించిందనారు ఆస్పత్రికి వెళితే క్యూలో నిలబడి స్లిప్ తీసుకొని డాక్టర్ దగ్గరకు వెళ్లే లోపే గంట సమయం గడిచిపోతుంది. నేడు డాక్టర్ మోహన్ రావు మన దగ్గరికి వచ్చి మన ఆరోగ్యం పట్ల మన అలవాట్ల పట్ల మన కుటుంబం పట్ల ఆలోచించి అన్ని రకాల జబ్బుల పట్ల ఉచితంగా రూపాయి తీసుకోకుండా మన ముందు నిల్చోని సహనము తో ఓపికతో మన కుటుంబ సభ్యులు అనుకొని ఎంతో ఆప్యాయతగా సలహాలు ఇవ్వడంతో మన ఎల్ఐసి ఏజెంట్లు ఎంతో అదృష్టం చేసుకున్నారని రంగారావు తెలియజేశారు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గద్వాల లియాఫి నాయకులు లియాఫి ఏజెంట్ మిత్రులు దాదాపుగా 60 మంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా టాపర్లకు సన్మానం





**మహబూబ్నగర్ మే14(మీడియా టుడే):**

మహబూబ్నగర్ జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా టాపర్లకు దాదాపు180 మంది విద్యార్థిని ,విద్యార్థులకు శుక్రవారం ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కూష్బూ సన్మానం చెసి అభినందిచారు.జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ముగ్గురు ఇంటర్మీడియట్ టాపర్స్ ముగ్గురికి, స్పోర్ట్స్ లో ముగ్గురు విద్యార్థులకి 10,000 నగదు మెడల్, సర్టిఫికెట్ తో సన్మానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులతో పాటు 100% ఉత్తీర్ణత సాధించిన 57 పాఠశాలల హెడ్ మాస్టర్ లకు సన్మానం చేశారు.అదే విధంగా 123 పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి కూడా అభినందించి సన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలల్లో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 100% రిజల్ట్ రావడం ఎంతో అభినందనమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఇష్టమైన రంగంలో వెళితే మంచి భవిష్యత్తు , తొందరగా ఉద్యోగ అవకాశాలు సాధించే వృత్తి విద్య కోర్సులు ఇలాంటి కాలేజీలో చేరితే మంచి భవిష్యత్తు ఉంటుందో కౌన్సిలింగ్ కూడా త్వరలోనే అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ మండల విద్యాధికారులు , సీనియర్ ఉపాధ్యాయులచే కౌన్సిలింగ్ ఇప్పించడం కూడా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు మంచి మార్కులు రావడానికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి విద్యాశాఖకు అందరికీ అభినందనలు తెలియజేశారు. ముమ్మందు కూడా అన్ని పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఒక్కరు ప్రధానోఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ తరపున ఎటువంటి సహాయ సహకారాలు అయినా నా వంతు తప్పనిసరిగా అందిస్తామని తెలిపారు. పదవ తరగతి తర్వాత ఎవరు కూడా డ్రాప్స్ కాకుండా ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని తెలియజేశారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రావడం చాలా ఆనందదాయకమని మేయర్ గుమ్మాల మమత కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ ,కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి , జి సి డి ఓ అశ్రకాద్రి , ఏడీ అనురాధ , వెంకట్రాములు మరియు అన్ని మండలాల ఎంఈఓ లు సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల పదివేల ర్యాంకు నిబంధన ఎత్తివేయాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**మిర్యాలగూడ, మే 15 (మీడియా టుడే)**

ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకం నిబంధన సడలింపు పై ప్రభుత్వం ఆలోచన చేసి పదివేల ర్యాంకు లోపు నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులను చిన్న చూపు చూస్తూ ఎవరికీ లేని విధంగా బీసీ విద్యార్థులకు మాత్రమే పదివేల లోపు ర్యాంకు నిబంధన పెట్టి విద్యార్థులను ఉన్నత చదువులు చదవకుండా చేయడం బీసీల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్య అని అన్నారు. పదివేల లోపు ర్యాంకు వచ్చిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుంది. ఆపై ర్యాంకు వచ్చిన వారికి కేవలం ప్రభుత్వం ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే చెల్లించడం పట్ల విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పాలిటెక్నిక్, ఐసెట్, ఇతర కోర్సులు తీసుకోలేని పరిస్థితి ఏర్పడ్డది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్ కృష్ణయ్య ఆమరణ నిరాహార దీక్ష చేసి బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజులు ఇవ్వాలని కోరడంతో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీసీ విద్యార్థులు ఏ కోర్సు చదివిన పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించేదనీ అన్నారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి బీసీ విద్యార్థులు చదువుకుంటున్న ప్రతి కోర్సుకి పూర్తి ఫీజు



ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అంజి, అనంతయ్య, సతీష్, నాగేశ్వరరావు, బాలయ్య, కృష్ణమాచారి, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేదుకు యంత్రాంగాం సిద్ధంగా వుండాలి

**కలెక్టర్ కె హరిత**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే15 ( మీడియా టుడే):**

వచ్చే వర్ష కాలంలో వరదలు విపత్తుల వల్లా ఆస్తులు ప్రాణ నష్టము జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శుక్రవారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయా విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు న్యూ ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య తో కలిసి కలెక్టర్ హాజరైయ్యారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమతంగా వుండాలన్నారు భారి అతి భారి వర్షాలు కురిసే సమయంలో వరదలు వచ్చి జన వనం స్తంభించి పోతుందని ఆ సమయంలో ప్రజలను రక్షించి వారికి పునర వాసశీ ఏర్పాటు చేపట్టాలన్నారు జిల్లాలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు వరదలు వచ్చే సమయంలో ప్రజను అప్రమత్తం చేయాలన్నారు జిల్లాలో విపత్తులు సంభవించి నప్పుడు ప్రజలను రక్షించడానికి రేస్కు బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించి వారికి ఆహారం త్రాగునీరు వైద్య చికిత్సలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్, అగ్నిమాపక, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు

# గ్రంధాలయాలు విజ్ఞాన భాశీడగారాలు కలెక్టర్ కె హరిత

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,మే15( మీడియా టుడే):**



గ్రంధాలయాలు విజ్ఞాన భాశీడ గారాలు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగా ఉపాది మార్గాలె కాకుండా జ్ఞానవికాసంతో మధురానుభూతి ఆనందం పొందాడానికి ఉపయోగపడుతుందని యువత పుస్తకాలు చదవడం తప్పని సరిగా అలవర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రజాపాలన--ప్రగతిప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ దినోత్సవము కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కామడే అనిల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాశీడగారాలు అని అన్నారు గ్రంధాలయాలకు నేటి యువత తప్పనిసరిగా రావాలన్నారు గ్రంధాలయాలలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబందించిన పుస్తకాలు గొప్ప వారి చరిత్రకు సంబందించిన పుస్తాకాలు గ్రంధాలయాలలో అందుబాటులో వుంటాయన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంధాలయాలు చక్కని వేదిక అని అన్నారు గ్రంధాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ సందర్బంగా ఈ గ్రంధాలయములో సన్నద్ధమై ప్రబుత్వ ఉద్యోగాలు సాదించిన వారిని శాలువాలతో సన్మానం చేశారు కవులను సన్మానం చేశారు ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు జిల్లా గ్రంధాలయ శాఖ అధికారులు పాఠకులు, కవులు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలు తెలుసుకున్న ఎస్పీ రోహిత్ రాజు

**- గన్నీ బ్యాగులు, ధాన్యం రవాణా, తార్పాలిన్ సమస్యలపై అధికారులకు ఆదేశాలు.**

**- రైతులకు అండగా నిలవాలని సూచించిన ఎస్పీ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే15(మీడియా టుడే):**

సుజాతనగర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, శాంతిభద్రతల సమస్యలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలిసి రైతులతో సమావేశమైన ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గన్నీ బ్యాగులు, ధాన్యం రవాణా, తార్పాలిన్ పట్టాల కొరత వంటి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అండగా ఉండాలని సూచించారు.ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులతో పాటు పోలీసులకు కూడా సమాచారం అందించాలని రైతులకు సూచించారు. అనంతరం ధాన్యం కొనుగోలు విధానం, గ్రేడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ఎదుట నిరసన చేపట్టిన గౌరీ కథ సుఖాంతం

**ఎస్ ఐ దామోదర్ దౌత్యంతో ఒక్కటైన ప్రేమ జంట**

**మర్కుక్ మే 15 (మీడియా టుడే)**



మర్కుక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన అభిలాష్ రెడ్డి, గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామానికి చెందిన గౌరీ, గత మూడు సంవత్సరాల క్రితం, ఇంట్లో వారిని ఎదిరించి ప్రేమ వివాహం చేసుకొని, హైదరాబాదులో కాపురం ఉంటూ 9 నెలల బాబు తో గౌరీ సంతోషంగా గడుపుతున్న కాపురంలో కొన్ని నెలల క్రితం అలజడి నెలకొంది, అభిలాష్ రెడ్డి కుటుంబ సభ్యుల మాటలు విని గౌరీని వారి తల్లిగారి ఇంటి వద్ద అభిలాష్ రెడ్డి వదిలి చాలా రోజులుగా ముఖం చాటేయడంతో గత రెండు రోజులుగా పాతూరు గ్రామంలో అభిలాష్ రెడ్డి ఇంటి ముందు గౌరీ నిరసన కార్యక్రమం చేపట్టింది.మీడియాలో విస్తృత ప్రచారం జరగగా, మర్కుక్ ఎస్ఐ దామోదర్ జోక్యంతో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని ఒక్కటి చేశారు. దాంపత్యం అన్నప్పుడు చిన్నచిన్న గొడవలు రావడం సహజం అని వారికి వారి కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఒకటి చేయడంతో కథ సుఖాంతం అయింది. తనకు సహకరించిన వారందరికీ గౌరీ ధన్యవాదాలు తెలియజేసింది.

# మంత్రి తుమ్మల 40 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా పలువురి శుభాకాంక్షలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నలబై ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఖమ్మం జిల్లా పలు సంఘ నాయకులు మరియు ముఖ్య నాయకులు. కార్యకర్తలు మరియు ఉద్యోగ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా తుమ్మల నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు వ్యవసాయ శాఖ మంత్రివ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూశ్రీ రామచంద్రుడు ఆశీర్వాదంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందిఖమ్మం ప్రజలు ఇచ్చిన గౌరవం ప్రతిష్ట కీర్తి నిలబడేలా నా రాజకీయం తప్ప తల దించే పని చేయనుకులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేదలు బడుగు వర్గాల వారికి మా కార్యాలయం ఎదురు చూస్తుందినా కోసం నా కుటుంబం కోసం పని చేయనునన్ను అక్కున చేర్చుకున్న ప్రజల కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తాశాలువాలతో బోకేలతో నాకు సంతృప్తి ఉండదు నా మనుషులు శభాష్ అనేలా పేరు తెచ్చుకుంటే నాకు సంతృప్తిమీరు రూమర్స్ నమ్మొద్దునేను మొహం మీద అనే అలవాటు ఎందుకంటే నా మనుషులు ఇంకా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నా తపననిజాయితీ నిబద్ధత గల నాయకులకు ప్రజల ఆదరణ ఉంటుందిప్రజా సేవలో నిజాయితీగా తుమ్మల మనుషులుగా మంచి పేరు తెచ్చుకోవాలి తెలియజేసినారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

## మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మే 15(మీడియా టుడే)**
ధాన్యం కొనుగోల్లు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఏమాత్రం ముందుకు సాగడం లేదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని పలువురు రైతులు మంచిరెడ్డికి ఫిర్యాదు చేశారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నా రోజుకో మాట చెబుతూ కాలం గడుపుతున్నారని రైతులు ఆయనకు వివరించారు. వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి ఫోన్ చేసి సమస్యను వివరించారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో 12 కొనుగోలు కేంద్రాల్లో సుమారుగా 70వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయవలసి ఉండగా నేటికి కేవలం నాలుగు వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని ఆయన కలెక్టర్ కు వివరించారు. అన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో లేవని కావాలనే వాటిని పంపిణీ చేయడం లేదని ఆయన ఆరోపించారు. రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆయన తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత , తేమ శాతం తదితర కారణాలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీల కొరత సాకుతో కొద్దిపాటి ధాన్యాన్ని కూడా కొనుగోలు కేంద్రాల నుంచి తరలించడం లేదని చెప్పారు. రైతులు గట్టిగా అడిగితే రైస్ మిల్లర్లు సహకరించడం లేదని అధికారులు చెబుతున్నారని ఆయన కలెక్టర్ కు వివరించారు. విధిలేని పరిస్థితుల్లో రైతులు 1800 రూపాయలకే క్వింటాళ్ చొప్పున దళారులకు అమ్ముతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గన్నీ బ్యాగుల కొరత లేదని , కొనుగోళ్లలో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి , రైతు బంధు సమితి అధ్యక్షులు మొద్దు అంజిరెడ్డి , బుస్సు పుల్లారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , రమేష్ గౌడ్ , చీరాల రమేష్ , అల్వాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలని సత్కరించిన డాక్టర్ జీవీ మురళి

**ఖమ్మం మే 15**
ఖమ్మం నగరం: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని తెలంగాణ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి వి మురళి ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి సాలువతో సత్కరించారు తుమ్మల రాజకీయ ప్రజా జీవితంలో ప్రవేశించి 44 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలకి అభినందనలు తెలియజేశారు ఈసందర్భంగా డాక్టర్ జి వి మురళి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవలో ముందుకుసాగుతున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పలువురు ముఖ్యమంత్రులు ప్రభుత్వాల ఆధ్వర్యంలో మంత్రిగా పనిచేసి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రి భవనాలు నిర్మించి విద్యా వైద్య అభివృద్ధికి కృషి చేశారని గ్రామీణ ప్రాంతాలలో ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కాలువలు నిర్మించి రైతు నేస్తం గా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ప్రజల దాహార్తిని తీర్చారని పేదలకు ఇండ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించి పేదలకు గూడు కల్పించారని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రోడ్లు రహదారులు ప్రభుత్వ భవనాలు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి బాటలు వేశారని



డాక్టర్ జీ. వి మురళి అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్ర పుటలలో తుమ్మలకు ప్రత్యేక పేజీ ఉంటుందని డాక్టర్ జీ. వీ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# 800 ఏళ్ల కాకతీయుల శివాలయం కూల్చివేతపై రాజకీయ రచ్చ

**బీజేపీ -- బీఆర్ఎస్ నేతల ప్రెస్‌మీట్లు, దీక్షలపై గ్రామస్తుల ఆగ్రహం**

**ఆలయ ఘటనను రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్నారంటూ విమర్శలు**









**వరంగల్ జిల్లా బ్యూరో మే 15,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలం అశోక్ నగర్ ప్రాంతంలో కాకతీయ రాజు గణపతి దేవుడి కాలానికి చెందినట్లు స్థానికులు చెబుతున్న సుమారు 800 ఏళ్ల పురాతన శివాలయాన్ని సమీకృత పాఠశాల నిర్మాణం పేరుతో కూల్చివేయడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శివాలయం కూల్చివేత విషయం మొదట వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వైరల్ కావడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామానికి చేరుకుని ఆందోళనలు ప్రారంభించారు. ముఖ్యంగా బీజేపీ నాయకులు ఆలయ ప్రాంగణంలో "ధర్మగ్రహ దీక్ష" చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు ఇతర ప్రముఖ నేతలు కూడా అశోక్ నగర్ గ్రామానికి చేరుకుని కూల్చివేసిన శివాలయాన్ని సందర్శించి ప్రెస్‌మీట్లు నిర్వహించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.అయితే ఈ మొత్తం వ్యవహారంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "శివాలయం కూల్చివేత జరిగిన వెంటనే స్పందించకుండా, విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత మాత్రమే నాయకులు రావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే కనిపిస్తున్నాయి" అంటూ స్థానికులు మండిపడుతున్నారు."బీజేపీ, బీఆర్ఎస్ సహా అన్ని రాజకీయ పార్టీలు ఆలయ ఘటనను ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు వాడుకుంటున్నాయి తప్ప, నిజంగా చారిత్రక దేవాలయాల పరిరక్షణ కోసం పనిచేస్తున్నట్టు కనిపించడం లేదు" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో పెద్ద ఎత్తున ప్రెస్‌మీట్లు, దీక్షలు, రాజకీయ ప్రసంగాలు నిర్వహిస్తున్న నాయకులు ఇప్పటివరకు ఆలయ పునర్నిర్మాణంపై గానీ, చారిత్రక కట్టడాల రక్షణపై గానీ స్పష్టమైన కార్యాచరణ ప్రకటించలేదని ప్రజలు విమర్శిస్తున్నారు."దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేయడం సులువు... కానీ చరిత్రను కాపాడే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అంటూ స్థానిక యువత ప్రశ్నిస్తున్నారు. "ఎన్నికలు వచ్చినప్పుడే దేవుళ్లు గుర్తుకొస్తారు... ప్రజల సమస్యలు మాత్రం ఎవరికీ పట్టవు" అంటూ గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక వారసత్వ పరిరక్షణలో విఫలమైందనే విమర్శలు వస్తుండగా, మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కూడా ఈ ఘటనను రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చుకున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

కాకతీయుల వారసత్వానికి చెందిన ఈ చారిత్రక శివాలయం కూల్చివేతపై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చారిత్రక దేవాలయాలు, పురాతన కట్టడాల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరుతున్నారు.

# గిరిజన చట్టాలను లెక్కచేయకుండా G+3 నిర్మాణాల జోరు

## విద్యానగర్‌లో ఆగని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు - నోటీసులు కాగితాలకే పరిమితమా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే15(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా నేషనల్ హైవేకు ఆనుకొని అనుమతులు లేకుండానే +o3 నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది.గతంలో ఈ అక్రమ నిర్మాణాలపై పలు కథనాలు వెలువడిన నేపథ్యంలో విద్యానగర్ పంచాయతీ కార్యదర్శి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణదారులు వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.నోటీసులు ఇస్తారు... కానీ చర్యలు మాత్రం ఉండవు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకునే అధికారం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క నిర్మాణంపైనా కఠిన చర్యలు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. "చట్టం పేరుకేనా? లేక అమలు చేయాలనే ఉద్దేశం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇక 1/70 గిరిజన చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఇలాంటి భారీ కమర్షియల్ నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయనే అంశంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరుల భాగస్వామ్యంతో బహుళ అంతస్తుల నిర్మాణాలు చట్టబద్ధమేనా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలకు కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారా? అనే చర్చ స్థానికుల్లో జోరుగా సాగుతోంది.ఇక పార్కింగ్ సదుపాయం లేకుండానే షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించడంతో వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలను ఆపరు... కానీ రోడ్లపై వాహనాలు పార్క్ చేశారని చలానాలు మాత్రం వేస్తారు అంటూ వాహనదారులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, పార్కింగ్ నిబంధనలు లేకుండా నిర్మిస్తున్న అక్రమ భవనాలను నిలిపివేసి, 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందిస్తారా? లేక ముందుగానే అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారా? అన్నది ఇప్పుడు ప్రజల ముందున్న కీలక ప్రశ్నగా మారింది.



# చిన్నారుల మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు

**- డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్**

**జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయంలో చైల్డ్ డెత్ రివ్యూ సమావేశం**

**మరణాల కారణాలపై సమగ్ర పరిశీలన - మాతృ శిశు ఆరోగ్యంపై అవగాహన పెంపుకు సూచనలు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే15(మీడియా టుడే):**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రతాప్ సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై "చైల్డ్ డెత్ రివ్యూ" కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, వాటికి దారితీసిన కారణాలపై వైద్య అధికారులు చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్య అధికారులకు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, మాతృ మరియు శిశు మరణాలను తగ్గించేందుకు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు, టీకాలు మరియు వైద్య సేవలపై నిరంతర అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామస్థాయిలో ఆరోగ్య సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేసి గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా ఎదగడానికి ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సీహెచ్‌వో నాగభూషణం,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ చీమ శ్రీనివాస్‌రావు అరెస్ట్‌తో

# మళ్లీ భగ్గుమన్న తెలంగాణ ఉద్యమం

**- ఉద్యమకారుల హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధమని జేఏసీ నేతల హెచ్చరిక**





**ఉప్పల్, మే 15 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్‌రావును అరెస్ట్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయలేదనే విషయం స్పష్టమైందని జేఏసీ మాజీ కన్వీనర్, టీయూఎఫ్ రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్‌కుమార్‌రావు, దామరోజు వీరాచారి విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇప్పటి వరకు సరైన గుర్తింపు, నిధులు, నియామకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఫోరం, జేఏసీ పిలుపు మేరకు నిర్వహించాల్సిన ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు 33 జిల్లాల్లో పలువురు ఉద్యమకారులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు.తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలాగే ఇప్పుడు ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ఉద్యమకారులకు రావాల్సిన నిధులు, ఉద్యోగ నియామకాలు వెంటనే అమలు చేసినప్పుడే సంపూర్ణ తెలంగాణ ఆవిష్కృతమవుతుందని పేర్కొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల పోరాటానికి

# ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ మద్దతు

**- గిట్టుబాటు ధర కోసం నెలరోజుల పనుల బంద్‌కు సిద్ధమైన సెంట్రింగ్ యూనియన్లు**



**ఉప్పల్, మే 15 (మీడియా టుడే ప్రతినిధి):**
భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ పనులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సెంట్రింగ్ యూనియన్లు ఈ నెల 16 నుంచి జూన్ 16 వరకు పనులు నిలిపివేయాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన సెంట్రింగ్ యూనియన్ కాంట్రాక్టర్లు, కార్మికులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌ను కలిసి తమ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామని ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తాళ్ల బాలకృష్ణ గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ, బీజేపీ నాయకులు శగా రవి, రావుల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారి నిర్లక్ష్యంతో ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం

**- రెండు సంవత్సరాలు నుండి లో**

**-వోల్టేజీ తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**తానూర్ మే 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
ప్రజలకు ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నప్పడికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తానూర్ మండలంహిప్నెల్లి గ్రామ ప్రజలకు లో-వోల్టేజీ సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రెండు సంవత్సరాలు నుంచి విద్యుత్ కష్టాలు అనుభవిస్తున్నారు.విద్యుత్ సరఫరా నిరాతరం అందించాలని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చంద్రే గంగసాగర శివరామ్ కు గ్రామ ప్రజలు కలసి వినతి పత్రం అందచేశారు, గ్రామంలో లో-వోల్టేజీ తో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయండి అని సర్పంచ్ గ్రామ ప్రజలతో కలసి మండలం విద్యుత్ అధికారి ప్రదీప్ కి వినతి పత్రం అందచేశారు.వినతి పత్రం అందచేసి రెండు నెలలు కాబోతుంది ఎప్పుడూ వరకు విద్యుత్ ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయలేదు విద్యుత్ కార్యాలయానికి వెళ్ళినప్పుడు పటించుకునే నాధుడు లేదుయని విద్యుత్ శాఖ అధికారి నిర్లక్ష్యం తో గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరా అందడం లేదని గ్రామ సర్పంచ్ చంద్రే గంగసాగర శివరామ్ తెలిపారు.విద్యుత్ అధికారులు గ్రామానికి సందర్శించి కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

# అనారోగ్య బాధితురాలికి రూ.2 లక్షల ఎల్‌వోసీ అందజేత

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో**

**కుటుంబ సభ్యులకు సహాయ పత్రం అందించిన పన్నాల దేవేందర్‌రెడ్డి**



**ఉప్పల్, మే 15 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నర్సింహనగర్ కాలనీకి చెందిన కె. అనురాధ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో రూ.2 లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ చారి, చిగుళ్ల మల్లేష్, ఎస్వీ శ్రీనివాస్, బొత్స శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15



పౌరసరఫరాల,రెవిన్యూ, పోలీస్, సహకార, డి ఆర్ డి ఓ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణ29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమమెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ ప్రతిమసింగ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేశామన్నారు.

## ఈతకని వెళ్లి నీటిగుంటలో ఇద్దరు బాలల మృతి



మెదక్ జిల్లా మసాయిపేట మండలం హకీంపేట గ్రామ శివార్లలోని క్వారీ గుంతలో మునిగి ఇద్దరు బాలురు మృతి చెందారు. మసాయిపేట గ్రామానికి చెందిన జల్ నంద కిషోర్ (15), భాను (15) ఈత కొట్టేందుకు హకీంపేట శివార్లలోని క్వారీ గుంతకు వెళ్లారు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు లోతైన గుంత వైపు వెళ్లి మునిగిపోయి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టి బాలుర మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు బాలుర మృతితో మసాయిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్కపల్లి గ్రామానికి చెందిన అల్లూరి పవన్ కళ్యాణ్ (26) మృతి చెందాడు. స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేయించుకొని బైక్‌పై గ్రామానికి తిరిగి వెళుతుండగా తిరుమల వైన్స్ ఎదుట అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ధాటికి తల నుజ్జునుజ్జు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతుడికి భార్య రేఖ, కుమారుడు రుద్రాక్ష, తల్లి లక్ష్మీ నరసమ్మ, వృద్ధురాలైన అమ్మమ్మ పోచమ్మ ఉన్నారు. తండ్రి మైసయ్య గతంలోనే మరణించారు. సమాచారం అందుకున్న తూప్రాన్ సీఐ వెంకట్ రాజ్ గౌడ్, ఎస్సై గంగాధర్, వెల్దుర్తి ఇన్చార్జి ఎస్సై జ్యోతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా చేపట్టారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభం

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని గ్రామస్తులకు అవగాహన**

మణుగూరు,మే15(మీడియా టుడే):



మండల పరిధిలోని కట్టు మల్లారం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యాదేవి, గ్రామ సర్పంచ్ జగిడి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు.అలాగే ప్రతి చిన్నారికి విద్య హక్కు అని, గ్రామంలో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా చూడాలని గ్రామ పెద్దలు సూచించారు. గ్రామస్థులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి, గ్రామ పెద్దలు కొరస చంద్రయ్య, సరోజిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలి

**గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి - అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**

**పాపన్నపేట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**




మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15

మెదక్ జిల్లా పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని విద్యార్థులు నిరుద్యోగ యువతకు నైపుణ్యాఅభివృద్ధి ఉపాధి అవకాశాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే15:

జిల్లా లోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి ,శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టాస్క్ ప్రతినిధులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జయ శంకర్ విగ్రహం వద్ద సింగరేణి ఏరియా వర్క్ షాప్ పక్కన ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో కంప్యూటర్ బేసిక్స్,కమ్యూనికేషన్ స్కిల్స్,అర్థమేటిక్ ఉ రీజనింగ్, జ లాంగ్వేజ్ , జావా, వెబ్ డిజైనింగ్ ,ట్యాలీ, డేటా బేస్, ఆటో క్యాడ్ వంటి అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈశిక్షణలతో యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొంద డంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అలాగే ప్లేస్మెంట్ డ్రైవ్స్, జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధి, స్టార్టప్లకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ప్రస్తుతం కొత్త బ్యాచ్ ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, ఆసక్తి గల అభ్యర్థులు,ఆధార్, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అంతే కాకుండా క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ లో కూడా రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. వివరాలకు 8074031962నుసంప్రదించాలని వారు సూచించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పదవికి రాజీనామా చేయాలి**

**టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్**



వరంగల్ జిల్లా బ్యూరో మే 15,మీడియా టుడే.

నర్సంపేటలో పట్టణం లో నిర్వహించిన మీడియా సమావేశం లో తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ, మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.దేశభక్తి, దైవభక్తి, మహిళల పట్ల గౌరవం గురించి బహిరంగ సభల్లో గొప్పలు చెప్పుకునే బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులకు ఈ ఘటన కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడైన బండి సాయి భగీరథ తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు.ముఖ్యంగా మైనర్ బాలికలను, మైనారిటీ వర్గాలకు చెందిన యువతులను వేధిస్తూ వెంటపడే మనస్తత్వం కలిగిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ఆయన నిలదీశారు."బాధితురాలు మైనర్ అని తెలిసినా ఆమెపై అత్యాచారం జరిగితే అది తీవ్రమైన నేరం. ఈ కేసు భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 65(2) ప్రకారం, అలాగే పోక్సో చట్టం సెక్షన్-6 కిందకు వస్తుంది. బాధితురాలి ప్రస్తుత వయస్సును కాకుండా, ఘటన జరిగిన సమయంలో ఆమె వయస్సును పరిగణలోకి తీసుకోవాలి" అని అంబటి శ్రీనివాస్ పేర్కొన్నారు.మైనర్ బాలికకు న్యాయం జరగకుండా కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "సాధారణ ప్రజలపై కేసులు వస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకునే ప్రభుత్వం, ఈ కేసులో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తోంది..? ఎందుకు అరెస్టు చేయడం లేదు..?" అని ప్రశ్నించారు.రాష్ట్ర పోలీసుల తీరుపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, అధికారంలో ఉన్నవారికి ప్రత్యేక రక్షణ కల్పించకూడదని అన్నారు."మహిళల పట్ల నిజంగా గౌరవం ఉంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలి. అలాగే బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ ప్రెస్‌మీట్‌లో టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మల్టి డిపార్ట్మెంట్ టీమ్ నిర్వహణ సమీక్ష

**నాణ్యతకు అధిక ప్రాధాన్యత నిస్తూ లక్ష్యాలు సాధించాలి**

**కొత్తగూడెం ఏరియా జియం షాలేం రాజు**

కొత్తగూడెం : మే 15 (మీడియా టుడే)



ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు 2026 గురించి పత్రికా విలేకరుల శుక్రవారం జీఎం ఆఫీస్ లో నిర్వహిచారు ఈ సమావేశం లో సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల బద్రతా ప్రమాణాలు, మరియు కంపెనీ ముందున్న సవాళ్ళు , నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయడం వంటి విషయాలు చర్చించడం జరిగింది 2026 -- 27 సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ వ్యాప్తంగా 680 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని నిర్దేశిచడం జరిగిందని, అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాకు గాను 22.50,(గ్రాఎఖ కి 2.50 మరియు ఎఖజవీ కి 20.00) లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్నీ ఏరియాలలో ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధన గురించి ఈ నెల 18వ తేది నుండి అన్ని గనులు మరియు విభాగాలలో మల్టి డిపార్ట్మెంటల్ టీమ్ లు సమావేశాలను నిర్వహించి తద్వారా అధికారులు మరియు ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని వాటి ద్వారా భద్రత తో కూడిన వార్షిక లక్ష్యాలను చేదించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని ఏరియా జీఎం ఎం.షాలెమ్ రాజు తెలిపారు. ఈ సమావేశంలో లో జీఎంతో పాటు , (ఎస్.ఓ.టు జీఎం) కోటిరెడ్డి ఏజీఎం (సివిల్) శ్రీ రామకృష్ణ డిజిఎం (ఐఈడి) యోహన్ ఏజిఎం ( ఫైనాన్స్ ) బీబత్స పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ముక్కపాటి వెంకటేశ్వర్లు డిజిఎం (ఈఅఎం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్ పర్సనల్ మేనేజర్ తిరుపతి (ఆర్.సి.హె.చ్.పి) ఇంచార్జ్ ఆజ్మీరా శ్రీనివాస్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శ్రీ వి. మల్లికార్జున రావు అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీ గట్టయ్య,వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.డి. రజాక్ ఇతర విభాగాల అధికారులు మరియు పత్రికా మిత్రులు పాల్గొన్నారు.

# చిల్లపల్లి గ్రామంలో చోరీ ఘటన

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పెద్ద శంకరంపేట్ పోలీసులు, క్లూస్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్య శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయి

**- నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్**

వరంగల్ జిల్లా బ్యూరో మే 15,మీడియా టుడే.




మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు సమాజంలో మహిళలకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పేర్కొన్నారు.నేడు నర్సంపేట పట్టణంలోని విజ్డమ్ హై స్కూల్ ఆవరణంలో ఖీవీవీ సాంఘిక సేవా సంస్థ, వరంగల్ వారి సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ మరియు మగ్గం శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవంతో పాటు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ సహాయ డైరెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో అనేక మంది మహిళలు ఉపాధి అవకాశాల కొరత కారణంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు, పిల్లలు అనేక సామాజిక మరియు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించడం ద్వారా వారు స్వయం ఉపాధి మార్గాలను ఏర్పరచుకొని ఆర్థికంగా బలపడటమే కాకుండా కుటుంబాభివృద్ధికి కూడా తోడ్పడతారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తాయని ఆమె అన్నారు. ఖీవీవీ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ మాట్లాడుతూ, తమ సంస్థ బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారణ, బాలలపై లైంగిక దాడుల నిరోధం మరియు మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉపాధి ఆధారిత శిక్షణలు అందించడం ద్వారా వారు స్వయం ఉపాధి సాధించి హింసరహిత జీవనం గడపగలరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మగ్గం మరియు టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు అవసరమైన శిక్షణ సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా గతంలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖీవీవీ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం. అజయ్ కుమార్, నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు జూలూరి రోజారాణి, శ్రీ రామోజీ రోజారాణి, వేల్పుల శ్రీలత, ఏసీడీపీఓ జ్యోతి, ట్రైనర్లు శ్వేత, సంధ్య, షరీఫా, ప్రతిభా సేవా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, బోయిన వెంకటస్వామి తదితరులతో పాటు సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థుల 10,000 ర్యాంకు నిబంధన ఎత్తివేయాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ మే 15 మీడియా టుడే :



ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకం నిబంధన సడలింపు పై ప్రభుత్వం ఆలోచన చేసి పదివేల ర్యాంకు లోపు నిబంధనను. ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులను చిన్న చూపు చూస్తూ ఎవరికీ లేని విధంగా బీసీ విద్యార్థులకు మాత్రమే పదివేల లోపు ర్యాంకు నిబంధన పెట్టి విద్యార్థులను ఉన్నత చదువులు చదవకుండా చేయడం బీసీల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్య అని ఆయన అన్నారు 10,000 లోపు ర్యాంకు వచ్చిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుంది ఆపై ర్యాంకు వచ్చిన వారికి కేవలం ప్రభుత్వం 35 వేల రూపాయలు మాత్రమే చెల్లించడం పట్ల విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ,పాలిటెక్నిక్, ఐసెట్ ,ఇతర కోర్సులు తీసుకోలేని పరిస్థితి ఏర్పడ్డది వై,యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్ .కృష్ణయ్య, ఆమరణ నిరాహార దీక్ష చేసి బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజులు ఇవ్వాలని కోరడంతో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి,బీసీ విద్యార్థులు ఏ కోర్సు చదివిన పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించేది నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులను. చదువులకు దూరం చేసే కుట్టలో భాగంగా బీసీ విద్యార్థులను అడుగడుగునా అణచివేస్తుంది. అని ఆయన అన్నారు ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి బీసీ విద్యార్థులు చదువుకుంటున్న ప్రతి కోర్సుకి పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో.. వెంకటేష్, అంజి, అనంతయ్య, సతీష్, నాగేశ్వరరావు, బాలయ్య, కృష్ణమాచారి, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో రెసిడెన్సియల్ 5వతరగతి /డే స్కాలర్ 1వ తరగతి లో ప్రవేశము కొరకు ధరఖాస్తుల ఆహ్వానము

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15**

2026-27 విద్యా సంవత్సరమునకు మెదక్ జిల్లా లోని షెడ్యూల్డ్ కులములకు చెందిన అరుహులైన విద్యార్థినీ / విద్యార్థులకు జిల్లాలో గల ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 1వ తరగతికి (59) సీట్లు మరియు 5వ తరగతికి (61) సీట్లు ప్రవేశము కొరకు చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు. షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు 5వ తరగతి ప్రవేశము కొరకు, 4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు రెసిడెన్సియల్ మరియు నాన్ రెసిడెన్సియల్ 1వ తరగతి ప్రవేశము కొరకు, ఖ.ఖ.+. పూర్తి చేసిన విద్యార్థినీ, /విద్యార్థులకు (హాస్టల్ వసతి ఉండదు) కొరకు 01.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించినవారు దిగువ చూపిన పత్రములతో తేది15.05.2026 నుండి 06.06.2026 ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 1).ఆదార్ కార్డ్, రేషన్ కార్డ్,2). మీ సేవ ద్వారా పొందిన కులము దృవీకరణ పత్రము, 3). మీ సేవ ద్వారా పొందిన నేటివిటీ దృవీకరణ పత్రము,4. జనన దృవీకరణ పత్రములు (మున్సిపల్ కార్పొరేషన్ లేదా తహసిల్దార్)5. మీ సేవ ద్వారా పొందిన ఆదాయం దృవీకరణ పత్రములు. తప్పనిసరిగా 01.01.2026 తరువాత జారి చేసింది ఉండవలెనని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000/- మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000/- లోపు ఉండాలన్నారు.6.) 1వ తరగతి ప్రవేశం కొరకు ఖ.ఖ.+. చదివిన స్కూల్ బోనాఫైడ్ మరియు ప్రోగ్రెస్ కార్డ్ ఉండవలెను మరియు 01.06.2020నుండి 31.05.2021 మధ్య జన్మించినవారు అర్హులు. అని వివరించారు.7. 5వ తరగతి ప్రవేశం కొరకు 4వ తరగతి చదివిన స్కూల్ బోనాఫైడ్ మరియు ప్రోగ్రెస్ కార్డ్ ఉండవలెనని చెప్పారు.8. విద్యార్థినీ / విద్యార్థుల ఎంపిక ప్రభుత్వం నూతన మార్గదర్సకాల ప్రకారం యస్.సి. కేటగిరి-1 1%, యస్.సి. కేటగిరి-119%, యస్.సి.కేటగిరి-111 5% రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించబడును అని అన్నారు

## ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని**

**పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, మే 15**

కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు. మిల్లులను పర్యవేక్షించడానికి కేటాయించిన సిబ్బంది అన్ లోడింగ్ లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.తనిఖీలో ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు రాచకుంట్ల సురేష్, షరీఫుద్దీన్, సుజాత, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టం ముద్దు జి రాంజీ వద్దు ములకలపల్లి రాములు

**మునగాల మే 15 (మీడియా టుడే)-:**



మునగాల మండలం గణపవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం అని మోడీ సర్కార్ తెచ్చిన జిరాంచి పథకాన్ని రద్దు చేసి పేదలకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అఖిలభారత పిలుపులో భాగంగా ఉపాధి కూలీలు స్థానిక పంచాయతీ కార్యదర్శులకు జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని మెమొరండాలు అందజేయడం జరిగింది ఆయన ఈరోజు గణపవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మెమోరాండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మోడీ సర్కార్ కూలీలకు వ్యతిరేకంగా జి రాంజీ పథకం తీసుకురాటం చాలా అన్యాయమని ఆయన అన్నారు జి రామ్ జి ఉద్దేశం రానున్న కాలంలో కూలీలకు పని లేకుండా చేయడమే జిరాంజీ ఉద్దేశమని ఆయన విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు 2004లో వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని రద్దు చేయటమంటే ప్రజా వ్యతిరేక కూలీల వ్యతిరేక ప్రభుత్వమని ఆయన అన్నారు యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య గణపవరం మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ అంజయ్య వెంకన్న ఉపాధి కూలీలు మెట్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రథమ చికిత్స కిట్టు అందుబాటులో ఉంచుకోవాలి

### -మండల అభివృద్ధి అధికారి మంజుల


**మహబూబ్‌నగర్, మే15 (మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల అభివృద్ధి అధికారి మంజుల శుక్రవారం ఆశిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఈజీఎస్ వర్క్ చెరువులో పూడిక పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో వారు మాట్లాడుతూ ఎండ తీవ్రతను బట్టి పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాది హామీ మెట్లు అందుబాటులో ఉండి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రథమ చికిత్సకు సంబంధించిన కిట్టు అందుబాటులోఉంచుకోవాలిన్నారు. నర్సరీ లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానము

**రాయికల్-మీడియా టుడే-మే 15:**



హైదరాబాద్ రవీంద్రభారతిలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని 33జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో మండల స్థాయిలో టాపర్స్ ని సన్మానించారు. ఇందులో భాగంగా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 568మార్కులు సాధించిన న్యాతగిరి సంజన, అయేషా మహవీన్, ప్రధానోపాధ్యాయురాలు యువి రమణీలను నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి సన్మానించి, ప్రశంశ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులను అభినందించారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15**

మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ (ఎన్‌బీడబ్ల్యూ), ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను తెలుసుకుని పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. "విసిబుల్ పోలీసింగ్ చేయాలి.. ఫోటో పోలీసింగ్ కాదు" అని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా క్షేత్రస్థాయిలో కనిపించే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు జార్జ్, వెంకట రాజా గౌడ్, మహేష్, , రేణుక రెడ్డి, జాన్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు, జిల్లా ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ వినాశనకర విధానాలతో ప్రజలపై భారాలు

**పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**వరంగల్ జిల్లా బ్యూరో మే 15,మీడియా టుడే.**

కేంద్ర మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పెరుగుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు.నర్సంపేట లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించాలని చెప్పునే మోడీ ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నల్లధనాన్ని వెలికి తీస్తామని పేదలకు 15 లక్షల రూపాయలు పంచుతామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధరలు దించుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆచరణలో అందుకు విరుద్ధంగా పాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. యుద్ధాలను ప్రేరేపించే అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి కారణం అవుతున్నారని ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన మన దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తూ ప్రజా ప్రయోజనాల కన్నా ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే మిన్నగా ఊడిగం చేస్తున్నారని ఈ క్రమంలో ధరలు పెరగవని ఎంతో ప్రచార ఆర్భాటం చేసిన మోడీ ప్రభుత్వం ఉన్నఫలంగా గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి మోయలేని భారాన్ని వేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధరల పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి నూటికి 70 శాతం మంది ప్రజలు కనీస అవసరాలు సరిగా తీర్చుకోలేని స్థితికి నెట్టి వేయబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్




ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు పెరిగిన ధరలను నిరసిస్తూ ఎక్కడికి అక్కడ నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం కలగొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలి

**ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలి - కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలి**

**ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయి లోనే ఉండాలని, అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని లికొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.వెల్దుర్తి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసికలెక్టర్ ప్రతి మాసింగ్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని కొనుగోలు ప్రక్రియలో. జాప్యానికి తావు లేదన్నారు. కొనుగోలు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సరిపడా లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు.కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్ల ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి - మధు మోహన్**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 15**

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఈనెల 14వ తేదీ నుండి 19-06-2026 వరకు విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రెండవ రోజు శుక్రవారం రోజు హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని.పిఎంశ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో బడిబాటలో భాగంగా ఉపాధి హామీ పథకం వారి దగ్గరికి వెళ్లి అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మరియు ఉపాధ్యాయ బృందం కూచన్ పల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న వారి దగ్గరికి వెళ్లి గ్రామంలోని విద్యార్థులు అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడమైనది. వారిని ఉద్దేశించి మధు మోహన్ ప్రసంగిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గుచూపకుండా గ్రామంలోని అందరూ కూడా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయాలని మరియు బడీడు పిల్లలందరూ పాఠశాలలో ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలని ఆయన కోరారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు సమ కురుస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాకు సహకరించి గ్రామంలోని విద్యార్థులు అందరూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విధంగా చూడాలని మరియు గత సంవత్సరం కూచన్ పల్లి ఉన్నత పాఠశాలలో వచ్చిన

**పదవ తరగతి ఫలితాలు వారికి వివరించారు.**




ప్రభుత్వ పాఠశాలలో కూడా అనుబజ్ఞులయైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని ...విద్యకు సంబంధించిన విషయాలే కాకుండా కస్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు కూడా ప్రవేశపెట్టామని అందులో భాగంగా ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్లు ,గ్రంధాలయాలు యోగా మరియు సైన్స్ ల్యాబ్లు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని తల్లిదండ్రులు అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జాయిన్ చేయగలరని ఆయన వారి ఉద్దేశించి కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఎల్ . మల్లారెడ్డి, ఎల్లం, కొండల్ రెడ్డి, రాజు, సందీప్ రెడ్డి, అరుణ్, ఎమ్మార్సీ సిబ్బందిఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే15**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి (చిన్న తిరుపతి ) చీర్యాల గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ - ఇందిర దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ మంటపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను చైర్మన్ దంపతులకు అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చీర్యాల ఆలయ ధర్మకర్తలు శ్రీహరి దంపతులు, హరి మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక,కలప తరలిస్తే చర్యలు తప్పవు



**కుల్కచర్ల, మే15(మీడియా టుడే):**

అక్రమంగా ఇసుక,కలప తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ ఐ రమేష్ కుమార్ అన్నారు శుక్రవారం నాడు ఉదయం కుల్కచర్ల గ్రామ శివారులో బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేష్ ఇసుక ట్రాక్టర్ మరియు కలప లారీ నెంబర్ ఎపి16 0955 కొర్ర సుమన్, ఇబ్రహీంపట్నంకు చెందిన కలప లారీ లను పోలీసులు ఆపి అనుమతి పత్రాలు విచారించగా వారి దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాలను స్టే షనుకు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక,కలప తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఖాకి వేషంలో వసూళ్ల నిందితుడు రిమాండ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 15 :** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం పరిధిలోని పోలీసు అధికారిగా అవతారం ఎత్తి వాహనాదారులకు బురిడీ కొట్టిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఓ వ్యక్తిని నిజామాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను రూరల్ సీఐ శ్రీనివాస్ వెల్లడించారు. డిచ్పల్లి మండలం మెద్రాస్ పల్లి గ్రామానికి చెందిన చౌహన్ గణేష్ 32 సం: అనే వ్యక్తి గురువారం మే 14న పోలీస్ డ్రెస్ ధరించి తన పల్సర్ బైక్ టిజి 16 ఈ 9265 ఖానాపూర్ చౌరస్తాకు చేరుకొని ఆ ప్రాంతంలో అక్కడ తనిఖీలు చేస్తున్నట్లు నటిస్తూ అటుగా వెళుతున్న వాహనాదారులకు ఆపి హెల్మెట్ లేదని వాహనా పత్రాలు సరిగ్గా లేదంటూ వాహనాదారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు గణేష్ ప్రవర్తనపై అనుమానం వచ్చిన కొందరు వాహనాదారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన రూరల్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తను పోలీసుగా నటిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్టు నిందితుడు అంగీకరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఏజీఎంగా పదోన్నతి పొందిన సలగల రమేష్‌కు ఘన సన్మానం,



**మణుగూరు,మే15(మీడియా టుడే):**
మణుగూరు ఏరియాలో డీజీఎం పర్సనల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సలగల రమేష్ ఏజీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సలగల రమేష్ సేవలు సంస్థ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ సహకార దృక్పథంతో పనిచేస్తారని పేర్కొన్నారు. పదోన్నతి మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు గట్టయ్య, అబ్దుల్ రవూఫ్, జాయింట్ సెక్రటరీలు జీవరత్నం, పుసులూరి రామారావు, ప్రతాప్ రెడ్డి, ఏరియా వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి జే. శ్రీనివాస్, పీకే ఓసీ--2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మల్లేష్ యాదవ్, బి రిలే షిఫ్ట్ ఇంచార్జ్ అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్వీ రమణతో పాటు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. పీకేఓసీ--2లో భద్రతా లోపాలు బహిర్గతం

## నూతన ఎన్నిక



**రాయికల్-మీడియా టుడే-మే 15:**
రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షునిగా శుక్రవారం అబ్దుల్ నయీమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా...ఎలక్షన్ కమిషనర్ ముగ్గురిని పిలిపించుకొని మాట్లాడి అబ్దుల్ నయీమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అన్నదాతలను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 15**
జిల్లాలో అధికారులు,రైస్ మిల్లర్లు కుమ్మక్కై అన్నదాతలను నిలువునా ముంచుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గణపురం మండలం,చెల్పూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,అక్కడ పేరుకుపోయిన ధాన్యం నిల్వలను పరిశీలించారు.కల్లాల్లో వడ్లు ఆరబోసి రైతులు వారాల తరబడి ఎదురుచూస్తున్నా, కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడంపై మండిపడ్డారు.ఈ మేరకు రైతుల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కోరారు.మరో వైపు మిల్లర్లతో చేతులు కలిపిన అధికారులు కావాలనే కొనుగోళ్లలో జాప్యం చేస్తూ రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎటువంటి కొర్రీలు లేకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఓసి 2 గనిలో భారీ అగ్నిప్రమాదం

### - పూర్తిగా కాలిపోయిన షవల్ - కోట్ల రూపాయల ఆస్తి నష్టం



**మణుగూరు,మే15(మీడియా టుడే):**
మణుగూరు గనిలో భారీ షవల్‌కు అగ్నిప్రమాదం సంభవించింది. ఇంజిన్ భాగంలో మంటలు చెలరేగడంతో షవల్ పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం.ఘటనను గమనించిన ఆపరేటర్ వెంటనే వాహనం దిగిపోయి పోర్టబుల్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ సహాయంతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. అనంతరం గని సిబ్బంది అగ్నిమాపక చర్యలు చేపట్టారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. అయితే షవల్ పూర్తిగా కాలిపోవడంతో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.ఘటనకు గల కారణాలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. వేసవి కాలం నేపథ్యంలో గనుల్లో భద్రతా చర్యలు మరింత అప్రమత్తంగా కొనసాగించాలని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (IJU)

### ద్వితీయ మహా సభలో పాల్గొన్న మంత్రి సీతక్క




**ములుగు జిల్లా బ్యూరో మే15(మీడియా టుడే)**
ములుగు జిల్లా కేంద్రంలో IJU ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ గారి ఆధ్వర్యంలో DLR ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల అభివృద్ధికి అండగా ఉంటుందని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మరియు ఇంటి స్థలాలు అందేలా చూస్తామని హామి ఇచ్చారు ×జీఖ ద్వితీయ మహా సభ సందర్భంగా సంఘం సభ్యులకు చిరు కానుకలు మంత్రి సీతక్క గారు అందించారుఈ కార్యక్రమంలో IJU రాష్ట్ర నాయకులు,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్,ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి,×జీఖ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విబి జి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి

### గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్దించాలని

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం



**మోతే మే 15 (మీడియా టుడే)-:**
గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని సిరికొండ, రాఘవాపురం, బుర్కా చర్ల, మోతే గ్రామాలలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు.పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నదని ఆరోపించారు.రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలుతీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మేకల ఉపేందర్, మండల నాయకులు బూడిద లింగయ్య, కొండ రాములు, కాంపాటి శ్రీను, ఉపాధి కూలీలు మల్లమ్మ, కవిత, వెంకన్న, జ్యోతితదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

### బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి

### బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దు - బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

### పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 15**
బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు.బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి.. ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి.. బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు.1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు ఆరు ఏండ్లలోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని, చదువుతోనే సామాజిక. ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీ ల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు నిరోధించాలని ఆదేశించారు. సర్పంచులు అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్ లో సందర్శించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమంతోపాటు చిన్నారులు హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, గ్రామాల్లోపిల్లల స్కూల్స్ నుంచి డ్రాప్ ఔట్ కావద్దని తెలిపారు.విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సర్పంచులు, కార్యదర్శులు బాలల అభివృద్ధికి కృషి



చేయాలని సూచించారు

**వేగంగా ధాన్యం కొనుగోళ్లు**
జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్లు అందుబాటులో పెట్టామని, ఇప్పటి వరకు 40 శాతానికి పైగా కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో కార్మిక... ధార్మిక క్షేత్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డ్ ల్లో బాలల హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు. అనాథలకు ప్రభుత్వం ప్రతి నెలా మిషన్ వాత్సల్య కింద ప్రతి నెలా రూ.4000 సహాయం అందిస్తుందని, జిల్లాలో 117 మంది పిల్లలకు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా ఉంటే తమ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను దత్తత కూడా చట్ట ప్రకారం తీసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నారా లేదా పరిశీలించాలని, ప్రతి వారంలో ఒక రోజు పంచాయతీ కార్యదర్శి పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి.. బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. షి టీమ్ లు ఏర్పాటు చేసి.. మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారుకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు..

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన

# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 15:**
గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది.ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి నివేదిక, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ అంశాలు, ఉద్యోగుల బదిలీలు, 317 జి ఒ బదిలీలు, ఇతర అంశాలను సమావేశంలో చర్చించారు.గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిజిటల్ హెల్త్ కార్డులను లాంఛనంగా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమావేశంలో ప్రస్తావించిన ఆర్థికేతర అంశాలను వీలైనంత మేరకు పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పి.ఆర్.సికి సంబంధించి వీలైనంత త్వరలో తెప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఆ దిశలో కమిషన్ కూడా తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో, డైరెక్టరేట్ స్థాయిల్లో కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధునీక టెక్నాలజీని వినియోగించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వివిధ సంఘాల నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, సవ్యసాచిఘోష్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, టిఎన్ జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హమాలీల సంఖ్య పెంచి, ధాన్యం అన్ లోడింగ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే15**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించి, లారీల ద్వారా సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో నిల్వ చేయడానికి తరలించిన ధాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయడానికి హమాలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ చేసేందుకు అందుబాటులో ఉన్న షెడ్ ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా హమాలీల కోసం త్రాగునీరు, భోజనం, తదితర సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు ఇప్పటివరకు ఎన్ని లారీలు వచ్చాయి, ఎన్ని లారీల ధాన్యం అన్ లోడ్ చేశారు అనే వివరాలను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈసందర్భనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్ తదితరులు ఉన్నారు

# అనుమాన స్థితిలో యువకుడు దారుణ హత్య

**కోదాడ, మే 15 (మీడియా టుడే)-:**



కోదాడ మండలం పరిధిలో గణపవరం శివారులో శుక్రవారం యువకుడిమృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా తీవ్రకలకలం సృష్టించింది. మృతుడిని బల్గూరి గణేష్ గా పోలీసులు గుర్తించారు. గణేష్ గత మూడు రోజులుగాకనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపినవిషయం తెలిసిందే. కుటుంబ సభ్యుల సమాచారంమేరకు, గణేష్ బెంగుళూరులో హోటల్ మేనేజ్మెంట్విద్యను అభ్యసిస్తున్నాడు. ఇటీవల స్వగ్రామానికి వచ్చినఆయన అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూగాలింపు చర్యలు చేపట్టగా, శుక్రవారం గణపవరం గ్రామశివారులోని మామిడి తోటల్లో గణేష్ మృతదేహంకనిపించడం విషాదాన్ని మిగిల్చింది. సమాచారంఅందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకునిపరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు గలకారణాలు ఇంకా తెలియరాలేదని, వ్యక్తిగత విభేదాలు,పాత కక్షలు, ఇతర అనుమానాస్పద అంశాలపై దర్యాప్తుకొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యువకుడిహత్యతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గణేష్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగావిలపిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులుఅన్ని కోణాల్లో విచారణ చేపట్టారు.

# ఎంపిడిఓ కు సన్మానం

**జనగామ జిల్లా కొడకండ్ల**
**మీడియా టుడే మే15:**




కొడకండ్ల మండల నూతన ఎంపిడిఓ గా శంకర్ నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమార స్వామి, జీపీ కార్యదర్శి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తల హెచ్చరిక

**- వినియోగదారుల వ్యవహారాలు**

**ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ తెలంగాణ**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 15:** తెలంగాణలో పెట్రోల్ బంకులు ఆదివారాల్లో మూసివేయబడవు.అవి ప్రతిరోజూ తెరిచే ఉంటాయి అని వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ ట్విట్టర్ వేదికగా తెలిపింది.

# సంగారెడ్డిలో టీజీఐఐసీ కార్యాలయం ప్రారంభోత్సవం

**హాజరైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ**

**పట్టణంలోని ఆదర్శనగర్? లో అందుబాటులోకి టీజీఐఐసీ**

**చైర్? పర్సన్? నూతన కార్యాలయం**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 15.

సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శ్? నగర్? లో టీజీఐఐసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్? బాబు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రిబ్బన్? కట్? చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయంలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీజీఐఐసీ చైర్? పర్సన్? నిర్మలా జగ్గారెడ్డిని నూతన కార్యాలయంలోని కుర్చీలో కూర్చోబెట్టారు. మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్? ప్రెసిడెంట్? జగ్గారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్? ప్రతీక్? జైన్?, ఎస్పీ పరితోష్? పంకజ్?, జహీరాబాద్? ఎంపీ సురేష్? షెట్కార్?, నారాయణఖేడ్? ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్? ఛైర్మన్? గిరిధర్? రెడ్డి, టీజీఐఐసీ అధికారులు ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డికి అభినందనలు తెలిపారు.

# ప్రతి గ్రామ సంఘం సభ్యులు పొదుపులు సక్రమంగా కట్టుకోవాలి

## -ఏపీఎం రజిత.

**మహబూబ్‌నగర్, మే14(మీడియా టుడే):**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తీసుకున్న అప్పు డబ్బులను కట్టుకోవాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆర్థిక పరమైన నిర్ణయాలు సంఘం సభ్యులు సమక్షంలో తీర్మానం చేసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు ఏ విధంగా లబ్ధి పొందాలి అనే అంశాలపైన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిస్ ఆలవేణి. సత్యమ్మ , సీసీలు అనురాధ. వసంత. మైభమ్మా. అన్నపూర్ణ మంగమ్మ. మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత కార్యదర్శి జయంతి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా రూపుదిద్దుకుంటున్న తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**తెలంగాణ లో పారిశ్రామికాభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**కెజేఎస్ ఇండియా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్--II కు శంకుస్థాపనచేసిన మంత్రులు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే, ప్రతినిధి మే 15.**

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగారపల్లి గ్రామ శివారులో కే జేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్--II కు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపడుతున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1500 మందికి, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భారీ స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లు ఏర్పాటుకానున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం 9 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదగనున్న నేపథ్యంలో తెలంగాణ కూడా ఈ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులు వేస్తోందన్నారు.జహీరాబాద్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని నిమ్జ్ (చీ×ఫ్జీ) ను అతిపెద్ద పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ పారిశ్రామిక కారిడార్‌గా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. 65 శాతం పైగా యువత నైపుణ్యాలను వినియోగించుకొని తెలంగాణను మరింత శక్తివంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను గుర్తించి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.తెలంగాణ దేశంలో అత్యధిక వరి ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా నిలిచిందని, పాలు, పండ్లు, కూరగాయలు, పసుపు వంటి ఉత్పత్తులలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులకు విలువను పెంచే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటవడం రైతులకు, యువతకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు గుర్తింపు పొందిందన్నారు. అదే తరహాలో వెనుకబడిన ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న కే జేఎస్ ఇండియా యాజ మాన్యాన్ని మంత్రి అభినందించారు.పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. మెదక్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి స్వర్గీయ ఇందిరా గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఏర్పడిన పారిశ్రామిక ప్రోత్సాహక చర్యలే కారణమన్నారు.సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందేందుకు ఇంకా అనేక ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.– సీఎం రేవంత్ రెడ్డి ఇండస్ట్రీల రైజింగ్ కోసం విశేషంగా కృషి చేస్తున్నారు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూపరిశ్రమల ఏర్పాటుతో మారుమూరు గ్రామాలు పట్టణాల దీటుగా అభివృద్ధి చెందాలని పారిశ్రామిక క్యారిడార్లను ఏర్పాటు చేస్తున్నారుముఖ్యంగా ఈ పరిశ్రమతో ఏర్పాటుతో 1500 మందికి ఉద్యోగ అవకాశాలు, అందులో 1000 మంది మహిళలకే ప్రాధాన్యం ఇవ్వడం గర్వకారణంమహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదికేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటే మరిన్ని పరిశ్రమలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, టీజీఐఐసి ఎండి శశాంక్ , మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కంపెనీ చైర్మన్ గిరీష్ జైన్,ఎండి సి.పి. రాంకా , అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమలస్థాపనే లక్ష్యంగా కాంగ్రెస్? పార్టీ విశేష కృషి

**ఇందిరాగాంధీ మొదలు ఇప్పటి వరకు పారిశ్రామికాభివృద్ధిపై కాంగ్రెస్? ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**రానున్న రోజుల్లో సంగారెడ్డి ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం**

**కేజేఎస్? పరిశ్రమ వల్ల 1,600 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరకనుంది**




**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే ప్రతినిధి,మే 15.**

సంగారెడ్డి ప్రజలను నన్ను ఓడిగొట్టినందునే నిర్మలకు టీజీఐఐసీ ఛైర్? పర్సన్ పదవివచ్చిందిసంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన విషయమై ఏడాది కాలంగా ఎంతో కృషి చేస్తూ వస్తున్నాం సీఎం రేవంత్? రెడ్డి, మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ సహకారం వల్ల వేగంగా పనులు జరుగుతున్నాయిసంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్? మండలం తొగర్? పల్లి గ్రామంలో కేజేఎస్? పరిశ్రమ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ, ఎంపీలు సురేష్? షెట్కార్?, మాధవనేని రఘునందన్? రావు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్? ఛైర్మన్? గిరిధర్? రెడ్డి, కలెక్టర్? ప్రతీక్? జైన్?, ఎస్పీ పరితోష్? పంకజ్?, కేజేఎస్? సంస్థ ఎండీ గిరీష్? తదితరులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్? ప్రెసిడెంట్? జగ్గారెడ్డి మాట్లాడారు. ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. సంగారెడ్డి లో వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే పరిశ్రమ రావడం సంతోషంగా ఉంది. సంగారెడ్డి ప్రజలు నన్ను ఓడించినందుకు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్? పర్సన్? పదవి వచ్చింది. సీఎం రేవంత్? రెడ్డి, మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. నన్ను అడగకుండానే వారు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్? పర్సన్? పదవి ఇచ్చారు.లి సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన జరగాలి. ఎక్కువ మందికి ఉపాధి దొరకాలి అనే లక్ష్యంతో మేం ఏడాది కాలంగా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చాం. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఈ క్రమంలో తాము పరిశ్రమ పెడతామని కేజేఎస్? సంస్థ ఎండీ గిరిష్? ముందుకొచ్చారు. పరిశ్రమ వల్ల ఎంత మందికి ఉపాధి వస్తుందని నేను ఆయనను అడిగాను. 1,600 మందికి ఉపాధి దొరుకుతుందని, అందులోనూ 1,000 మంది మహిళలకు అవకాశం ఉంటుందని ఆయన నాకు చెప్పారు. ఈ పరిశ్రమ వల్ల ప్రధానంగా తొగర్? పల్లి, అలియాబాద్?, కొండాపూర్? ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుంది. వీరితో పాటు సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఉపాధి లభించనుంది. ఇదొక చక్కని అవకాశం. సీఎం రేవంత్? రెడ్డితో పాటు మంత్రులు కూడా మాకు ఫ్రీడం ఇచ్చారు. పనులు వేగంగా జరిగేలా వారు అధికారులకు సూచనలు చేశారు. దీంతో పరిశ్రమల స్థాపన వేగంగా జరుగుతోంది. సంగారెడ్డికి చాలా పెద్ద చరిత్ర ఉంది. నాడు ఇందిరా గాంధీ మెదక్? ఎంపీగా, ప్రధానిగా ఉంటూ ఈ ప్రాంతంలో బీడీఎల్?, ఓడీఎఫ్? లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించారు. అనంతర కాలంలో బాగారెడ్డి, పి.రామచంద్రారెడ్డి, అలాగే మంత్రి దామోదర్? రాజనర్సింహ తండ్రి కూడా ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు. ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్? ప్రభుత్వం సర్వీస్? అందిస్తోంది. తొగర్ పల్లిలో ఇంత మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమ త్వరలోనే అందుబాటులోకి రానుండటం నాకు చాలా సంతోషాన్నిస్తోంది. సంగారెడ్డి జిల్లాలోని ఇంకా చాలా చోట్ల పరిశ్రమలు నెలకొల్పి, స్థానికులకు ఉపాధి కల్పించేలా కృషి కొనసాగిస్తాం.

# రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు

**శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చట్టపరమైన అవగాహన**

**వరంగల్ జిల్లా బ్యూరో 15,మీడియా టుడే.**



సమాజంలో శాంతిభద్రతలు కాపాడడం మరియు నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసులు రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రౌడీషీటర్లకు చట్టపరమైన అవగాహన కల్పించారు.గీసుగొండ, మామునూరు, ఎన్నుమాముల, ఐనవోలు, పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొత్తం 33 మంది రౌడీషీటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ఏసీపీ మామునూరు వెంకటేష్, గీసుగొండ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్, ఎన్నుమాముల ఇన్స్పెక్టర్ సురేష్, మామునూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు ఎస్.ఐలు వంశీకృష్ణ, కుమార్, తాహెర్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు, గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని రౌడీషీటర్లకు సూచించారు. చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలు పాటించాలని, అనుమానాస్పద కార్యకలాపాల్లో పాల్గొనరాదని హెచ్చరించారు.అలాగే మద్యం, జూదం, అక్రమ వసూళ్లు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో ఏదైనా నేరం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని, ఉపాధి పొందుతూ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని అధికారులు రౌడీషీటర్లకు సూచించారు. ఫోన్ నంబర్లు లేదా చిరునామాలు మారిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.మహిళలు, చిన్నపిల్లలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, తమపై నమోదైన కేసుల విషయంలో కోర్టుకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ముఖ్యంగా భూ వివాదాల్లో జోక్యం చేసుకుని బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు

**జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 15, 2026:**

రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. చంద్రయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి, నోడల్ అధికారి దుర్గం క్రాంతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందించే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ షాక్‌కు గురైన కోడుపుంజుల గూడెం వాసికి ఎస్ బి ఐ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.2.5 లక్షల క్యాష్‌లెస్ చికిత్స

**నడిగూడెం, మే 15 (మీడియా టుడే):-**



నడిగూడెం మండలం కోడిపుంజుల గూడెం చెందిన తవనం చంద్ర శేఖర్ రెడ్డి విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం ఆయనను వెంటనే హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ప్రమాదం అకస్మాత్తుగా జరగడంతో అత్యవసర వైద్యం అవసరమైంది. అయితే ముందుగానే ఆయన ఎస్ బి ఐ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడంతో సుమారు రూ. 2.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స పొందగలిగారు.ఈ ఇన్సూరెన్స్ కారణంగా కుటుంబానికి భారీ ఆర్థిక భారం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకోని ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.వైద్యుల సమాచారం ప్రకారం, సమయానికి ఆసుపత్రికి తరలించడం మరియు నిరంతర వైద్య సేవలు అందించడం వల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు.

మీడియా టుడే

శనివారం,మే 16, 2026

# డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 15, 2026:**
జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండాకాలం నుండి వర్షాకాలం ప్రారంభమయ్యే సమయంలో వాతావరణంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు కనిపిస్తాయని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష చేయించుకోవడానికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. దోమల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు


## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 15, 2026:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ సన్నాహక, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు, జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సందర్శన, జూలై 24వ తేదీన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, 31వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించడం జరుగుతుందని. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం ప్రక్రియ తరువాత అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736-250501 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యే ఇంటిపై దాడులు చూసి షాక్ తిన్న అధికారులు



పశ్చిమ బెంగాల్‌లోని ఎమ్మెల్యే షమీమ్ అహ్మద్ నివాసంలో సోదాలు చేస్తున్నప్పుడు, అక్కడ కనిపించిన దృశ్యాలకు స్వయంగా అధికారులే నోరెళ్లబెట్టారు.ఎన్నికల అనంతర హింసకు సంబంధించి బెంగాల్‌లోని టీఎంసీ నాయకుడు షమీమ్ అహ్మద్ నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించగా, ఒక రహస్య గది బయటపడింది. ఆ ఇంటి కింద ఒక 'ట్రాప్ డోర్' (రహస్య ద్వారం) ద్వారా వెళ్లేలా విలాసవంతమైన మరో ఇంటిని నిర్మించడం చూసి అధికారులు షాక్ అయ్యారు.వచ్చిన రిపోర్టుల ప్రకారం.. ఆయన ఇంట్లో "బంగారు ఫర్నిచర్" బయటపడింది. ఏకంగా బంగారం పూత పూసిన మంచం, సోఫాలతో పాటు ఒక రహస్య గది (Basement) కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ కిలోల కొద్దీ బంగారం లభించినట్లు సమాచారం. ఒక రాజకీయ నాయకుడి ఇల్లులా కాకుండా, అది ఒక విలాసవంతమైన రాజభవనంలా ఉండటం చూసి అధికారులు ఆశ్చర్యపోతున్నారు. ఈయన కనీసం మంత్రి కూడా కాదు, కేవలం ఒక నాయకుడిగా ఉండి ఇంతటి సంపదను, లూటీ చేసిన సొమ్మును ఎలా పోగేయగలిగారో చూడండి.

# వి.హనుమంతరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సలహాదారుడిగా నూతనంగా నియమించబడిన వి.హనుమంతరావు ను హైదరాబాద్ సచివాలయంలోని వారి కార్యాలయంలో కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పి ఏ సి ఎస్ అధ్యక్షులు టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు, ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, గబ్రు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని నమ్ముకునిపార్టీ సిద్ధాంతాలకు పనిచేసే వారికి, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి విలువలతో కూడిన రాజకీయ నిస్వార్థ సేవలు చేసే వారికి రాజకీయ పదవులు తప్పకుండా వస్తాయని, అంతేగాని చెట్ల పేరు చెప్పుకొని కాయలమ్ముకునే నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని హనుమంతరావు వ్యాఖ్యానించారని నాయకులు తెలిపారు.

# ప్రజాపాలన ప్రభుత్వం పైన టీబీజీకెఎస్,బిఆర్ఎస్ ఆరోపణలు సిగ్గు చేటు

## మందమర్రి ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ శ్రేణుల మండిపాటు

**మందమర్రి / మీడియా టుడే,మే 15 2026:**



మందమర్రి ఏరియాలోని కె కేకే-5 గని లో నిన్న కార్మికులతో కలిసి గని లోపల పని స్థలాల వద్దకు వెళ్ళి కార్మికుల స్థితగతులను తెలుసుకున్న కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి పై ప్రజాపాలన ప్రభుత్వం పైన టీబీజీకెఎస్,బిఆర్ఎస్ ఆరోపణలు సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులు ఫైర్ అయ్అన్నారూ.గత బిఆర్ఎస్ హయంలో 10 ఏండ్లు అధికారంలో ఉండి ఒక్క కొత్త బొగ్గు గని నీ కూడా తీసుకురాలేని అసమర్థత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు. లక్ష మంది ఉన్న కార్మికులను 39 వేల మందికి తీసుకువచ్చింది టీబీజీకేఎస్,బిఆర్ఎస్ కాదా అని విమర్శించారు.ఓపెన్ కాస్ట్ లు వద్దు అండర్ గ్రౌండ్ మైన్ లు ముద్దు అనే నినాదంతో కార్మికులను మభ్యపెట్టింది కేసీఆర్ కదా అని ఆరోపించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి లక్ష్యం ఒక్కటే సింగరేణి మనుగడను కాపాడే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు.టీబీజీకేఎస్, బిఆర్ఎస్ ను కార్మిక వర్గం నమ్మే పరిస్థితి లో లేరు..అవినీతి రహిత సింగరేణి గా తీర్చిదెందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తానే దొంగతనం చేసి దొంగ దొంగ అని అరిచినట్లుంది ఈ ప్రభుత్వం తీరు

## డి.ఎస్.పి పార్టీ జిల్లా నాయకుడు కండె రవి



**భూపాలపల్లి/ మీడియా టుడే మే 15**
రేగొండ మండలం లింగాల గోదాం రైస్ మిల్ దగ్గర, గణపురం , రేగొండ మండలాల రైతులకు ట్రక్ చిట్టీలు ఇచ్చి పంపి ఆ ట్రాక్టర్లను దిగుమతి చేయకుండా నానా ఇబ్బందులు పెడుతున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మక్క జొన్నల కొనుగోలు నిర్లక్ష్యంపై రైతులు చేస్తున్న ధర్నా రాస్తారోక కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇది రైతు ప్రభుత్వం అని చెప్పి మక్కలను మేమే కొంటాం. దళారుల చేతుల్లో నష్టపోవద్దు. అని చెప్పిన ఈ ప్రభుత్వం కమిషన్ల కోసం రైతులను దగా చేస్తుంది. ఇది రైతు ప్రభుత్వం అయితే? ఒక్కొక్క రైతు మూడు, నాలుగు రోజుల నుండి ట్రాక్టర్లు కిరాయికి పట్టుకొని వచ్చి ఎప్పుడు అన్లోడ్ అయితే అప్పుడు ఇంటికి వెళ్ళిపోతామని తిని, తినకుండా అర్థాకలితో కంటిమీద కునుకు లేకుండా వాతావరణ పరిస్థితులకు భయపడుతూ బిక్కు, బి క్కుమని బ్రతుకుతున్నారు .ఇంత దారుణం ఇంకా ఎక్కడైనా ఉంటదా? ఇది రైతు ప్రభుత్వం అయితే ప్రజా ప్రభుత్వం అయితే ఇంతటి నీచమైన దుస్థితి ఇంకా ఎక్కడైనా ఉంటదా? గమనించాలి గౌరవ ఎమ్మెల్యే మక్కల కొనుగోలును ఆపొద్దు. వెంటనే కొనుగోలు చేయాలని చెప్పి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అవి ఆచరణ యోగ్యంగా లేవు? ఇవి షో చేయడానికి మాట్లాడే మాటల్లాగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉన్న నాయకులు మాట్లాడే మాటలు అధికారంలో ఉండే ఎమ్మెల్యే మాట్లాడుతున్నారు. ఇందుకు రైతులు ప్రతిపక్ష పార్టీలు సిగ్గుపడాలి .దొంగే దొంగ అని అరిచినట్టుగా ఉందిఈ ప్రభుత్వ పనితీరు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో గన్ని బస్తాలు రాక రైతులు ఆగమాగం అవుతున్నారు. వాతావరణం ఎప్పుడు మారుతుందో తెలియని పరిస్థితి .సకాలంలో రైతులకు ఘన్ని బస్తాలు అందించి వడ్లను ,మక్కలను కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కి ,ఎమ్మెల్యే కి ధర్మ సమాజ్ పార్టీ నుంచి హెచ్చరిక చేస్తున్నాం. లేని పక్షంలో రైతులందరితో కలిసి ధర్నా రాస్తారోకోలు చేసి ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎలక్షన్లలో ప్రజల చేతిలో చిత్తుచిత్తుగా ఓడించి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండెరవి మాజీ సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాట్లు

## సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దు

### ముస్లిం మత పెద్దలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 15**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.పశువుల కొనుగోలు,రవాణా,వధ ప్రక్రియల్లో నిబంధనలు,మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సంతల్లో కొనుగోలు చేసిన పశువులకు సంబంధిత పశు వైద్యాధికారులచే జారీ చేసిన ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, రవాణా అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు.సరైన పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తనిఖీల సమయంలో పోలీస్, వెటర్నరీ అధికారులకు సహకరించాలని కోరారు. ఆవులు దూడలను అక్రమంగా రవాణా చేసిన , నిబంధనలకు విరుద్ధంగా వధించిన , ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా మాంసం విక్రయాలు నిర్వహించడంలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ పశువుల రవాణా,నిషేధిత జంతువుల వధ, అనుమతులు లేకుండా స్లాటర్ హౌస్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 8712537826 లేదా నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ 8712656410 కు సమాచారం అందించాలని సూచించారుప్రతి ఒక్కరు



బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని కోరారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు

## మీడియా సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అక్రమ రవాణా కు సంబంధించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతుల ను అరెస్టు చేశారు. మీడియా సమావేశంలో వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి వెల్లడించారు. శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు.అరెస్టు కాబడ్డ నిందితులుమనుయాల్ బోత్రా (22 సం॥లు), రాబా కాలనీ, దొరగూడ పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.చిటికల సన్యాసినాయుడు (25 సం॥లు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. లక్ష్మణ్ కిలో (24 సం॥లు), కమర్గూడ, బోడపొద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాంగిరి జిల్లా, ఒడిశా. పోలీసుల హెచ్చరిక సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండండని భవిష్యత్తును కాపాడుకోండని అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వేగవంతంగా ధాన్యం సేకరణ

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా మే 15 (మీడియా టుడే)బి:**
ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ, ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు (ఎస్), నూతనకల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరియు స్థానిక రైస్ మిల్లులను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రధానంగా ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులు మరియు అన్‌లోడింగ్ సమస్యలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు లారీల కొరత లేకుండా రవాణా శాఖ మరియు పోలీస్ అధికారుల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం సేకరణకు మళ్లిస్తున్నామన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌ను నియమించామనీ తెలిపారు. ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్ లోడింగ్ వేగవంతం



చేస్తున్నామని చెప్పారు. మండల స్థాయిలో కొనుగోళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మండల ప్రొక్యూర్మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, సివిల్ సప్లై మరియు పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాల దృష్ట్యా అలర్ట్ మెకానిజం సిద్ధం చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఒకవేళ అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే, రైతులు ఆందోళన చెందవద్దని అటువంటి ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ ఎస్ తాసిల్దార్ హామీసింగ్, నూతనకల్ తాసిల్దార్ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారి సూర్యాపేట వారిచే జారీ చేయనైనది

# సంగారెడ్డిలో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం

## మంత్రి కీలక వ్యాఖ్యలు -పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రంపై విమర్శలు -- రైతులు, విద్యార్థుల అంశాలపై స్పందన

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 15.**
మంత్రి శ్రీధర్ బాబు సంగారెడ్డిలో నిర్మలా జగ్గారెడ్డి నివాసంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్ కూడా పాల్గొన్నారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలను రూ.3 పెంచడం ప్రజలపై భారంగా మారిందని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం ధరల పెంపు చేపట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లేనని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.బెంగాల్, తమిళనాడులో ఎన్నికల చివరి దశకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవని అధికార వర్గాలు చెప్పి, ఇప్పుడు పెంపు చేయడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సమయంలో కేంద్రం ప్రజలకు ఎప్పుడైనా ఉపశమనం కల్పించిందా అని బీజేపీని ప్రశ్నించారు."ఇప్పుడు రూ.3 పెంచి, ఇంకా ధరలు పెరిగే సంకేతాలు ఇస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరల పై అదనపు భారం మోపి పేదల , సామాన్య ప్రజల నడ్డి విరచడమే బీజేపీ అసలు స్వరూపం" అని వ్యాఖ్యానించారు. గత 12 ఏళ్లలో అంతర్జాతీయంగా చమురు ధరలు అత్యల్ప స్థాయికి చేరినా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం కల్పించలేదని విమర్శించారు.రాజకీయ అంశాలపై స్పందిస్తూ, ప్రజలను విభజించడం, ప్రజల మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా జీవించాలని రాహుల్ గాంధీ కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు విజ్ఞానవంతులని, బీజేపీ కుట్రపూరిత రాజకీయాలను అంగీకరించరని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికే కట్టుబడి ఉందని స్పష్టం చేసిన మంత్రి, రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులందరూ సమిష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సక్రమంగా వినియోగిస్తామని చెప్పారు.ధాన్యం కొనుగోలు అంశంపై మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి భారీగా ధాన్యం మార్కెట్‌కు



వచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి రెండు రోజులకు ఒకసారి ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహిస్తున్నారని, చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు.నీట్ పరీక్ష లీకేజీ ఘటనపై కూడా మంత్రి స్పందించారు. దాదాపు 23 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రంలోని ఎన్డీఏ, బీజేపీ ప్రభుత్వం ఆడుకుందని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే, "చట్టాలను చుట్టాలుగా బీఆర్ఎస్ ఉపయోగించినట్లు మేము చేయము. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది" అని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదవ రోజు

# 'మన గ్రంథాలయ జ్ఞానోత్సవం' విజయవంతం

**- విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ వినియోగం, పోటీ పరీక్షల పుస్తకాల దానం, కాంపిటేటివ్ సెల్ ప్రారంభం**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఐదవ రోజు 'మన గ్రంథాలయ జ్ఞానోత్సవం' కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, కళాశాల గ్రంథాలయంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అనేక విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ (ఓఎన్ఓఎస్) మరియు నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డిఎల్ఐ) వంటి డిజిటల్ వేదికల ద్వారా విద్యార్థులు నమోదు చేసుకొని ఈ-బుక్స్, రిఫరెన్స్ పుస్తకాలు, రీసెర్చ్ పబ్లికేషన్స్, జర్నల్స్, వీడియో లెక్చర్లు తదితర విద్యా వనరులను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.గ్రంథాలయ సమన్వయకర్త డాక్టర్ చంద్రసాగర్ మాట్లాడుతూ, డిజిటల్ లైబ్రరీతో పాటు భౌతిక పుస్తకాల వినియోగాన్ని పెంచుకొని విద్యార్థులు పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కళాశాల గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన పుస్తకాలను అందజేశారు. అలాగే విజయవాడకు చెందిన వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ సెక్రటరీ ఎల్. మణి పీజీ ఎంట్రన్స్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రాక్టికల్ మాన్యువల్స్‌ను గ్రంథాలయానికి అందజేశారు. వారికి కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌ను గ్రంథాలయ సేవలకు సమన్వయం చేసినందుకు సత్కరించారు. డాక్టర్ జి. తిరుపతయ్య క్యాట్ మరియు ఐసెట్ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా కళాశాలలో కాంపిటేటివ్ సెల్‌ను ప్రారంభించారు. పోటీ పరీక్షలకు అవసరమైన అధ్యయన వనరులు ఈ విభాగంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి పుస్తక దాతలు ముందుకు రావాలని కోరారు.గ్రంథాలయాన్ని విరివిగా వినియోగిస్తున్న విద్యార్థుల్లో ఎంపిక చేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిని బి.జెడ్‌సీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఏ. రోషిని అందుకున్నారు. కళాశాలలో బుక్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజశ్రీ, విశ్వనాథ్ కుమార్, యమునారాణి, గీత, డాక్టర్ శ్రీనివాసరావు, స్రవంతి, అనురాధ, సూర్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లాలో కొన్నిచోట్ల పంట ఆలస్యంగా చేతికి రావడంతో ధాన్యం కొనుగోళ్లలో స్వల్ప జాప్యం జరుగుతోందని రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆయన భీంగల్, వేల్పూర్, చెంగల్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లక్ష టన్నుల ధాన్యం సేకరించాం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మిగిలిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గోదాముల కొరత ఉన్నందున దగ్గరలోని నిల్వ కేంద్రాలకు ట్రాక్టర్ల ద్వారా, దూర ప్రాంతాలకు లారీల ద్వారా ధాన్యాన్ని తరలించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు చేసే ప్రచారాన్ని నమ్మి రైతులు ఫార్మర్స్ కు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. ప్రకృతి వనరులపై వెసులుబాటు చెరువుల్లో మట్టి, మొరం తీసుకోవడానికి రైతులకు పూర్తి వెసులుబాటుక ల్పించామని ఇందుకోసం అధికారులకు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎక్కడైనా టిప్పర్లను ఆపితే సహించేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో లాభసాటి వ్యవసాయం కోసం 8 రకాల సన్న బియ్యం రకాలను ప్రోత్సహిస్తామని, పామాయిల్ సాగుచేసే రైతులకు సబ్సిడీలు అందిస్తామని తెలిపారు.

## మహేశ్వరి నగర్ కాలనీలో మురుగు నీటి సమస్య తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులు ప్రారంభం

**- కాంగ్రెస్ నాయకుల చొరవతో జలమండలి అధికారులకు సమాచారం -- కాలనీవాసులకు ఉపశమనం**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మహేశ్వరి నగర్ కాలనీలో, స్వాతి టిఫిన్స్ వెనుక భాగంలోని డ్రైనేజీ పైపుల నుండి మురుగు నీరు పొంగిపొర్లి కాలనీలోని ఇళ్లలోకి వెనుకకు ప్రవహించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కాలనీవాసుల సమాచారం అందుకున్న వెంటనే కాంగ్రెస్ నాయకుడు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి తక్షణమే స్పందించి జలమండలి ప్రధాన నిర్వాహక అధికారి సంతోష్ మరియు జలమండలి మేనేజర్ రవీందర్‌కు ఫోన్ ద్వారా సమస్యను తెలియజేశారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ శుభ్రపరిచే సిబ్బందిని అక్కడికి పంపించారు. ప్రస్తుతం శుభ్రపరిచే పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా కాలనీవాసులు తక్షణమే స్పందించిన అధికారులకు, అలాగే సమస్య పరిష్కారానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మలిపెడ్డి అరవింద్ రెడ్డి, స్ట్రీట్ నెం. 8 కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మిడి మల్లా రెడ్డి, మరియు కొండల్ రెడ్డి సంతోష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ ఎంపీపీ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, మే 15**
గాలిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి కి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్, కవ్వంపల్లి సత్యనారాయణ , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి , గుడిసె ఐలయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి , ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పుష్పలత, వార్డ్ సభ్యుడు కర్రావుల శ్రీకాంత్ , చిట్టి రాంరెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**- చేవెళ్ల మున్సిపల్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల, మే 15 మీడియా టుడే :**
పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో బురాన్ సుదర్శన్, సున్నపు లక్ష్మి, గుడేన్నోళ్ల శంకరమ్మ 17వ వార్డులో దాసరి నర్సింలు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తన పుట్టినరోజు వేడుకలకు నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూల బొకేలు తీసుకురావద్దని సూచించారు. వాటి బదులు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**రాయికల్-మీడియా టుడే-మే 15:**
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. రాయికల్ పట్టణంలోని గ్రంథాలయంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అనేక రకాల పుస్తకాలు, పత్రికలు, సమాచార వనరులు ఉండి విద్యార్థులకు జ్ఞానం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్, సిఆర్పి కుడుకల రవీందర్, సిసిఒ వెంకటేశ్వర్ రావు, గ్రంథాలయ సిబ్బంది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథను కాపాడేది రాష్ట్ర ప్రభుత్వమే

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**

**- మైనర్ బాలిక కేసులో వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్**

**- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిక**



**ఉప్పల్, మే 15 (మీడియా టుడే ప్రతినిధి):**
బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసులో ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడంపై బీఆర్ఎస్ మహిళా విభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో చిల్కానగర్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, మైనర్ బాలికపై అఘాయిత్యానికి సంబంధించిన కేసు నమోదై ఎనిమిది రోజులు గడిచినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సాధారణ వ్యక్తిపై ఇలాంటి కేసు నమోదైతే వెంటనే అరెస్ట్ చేసేవారని, కానీ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ప్రభుత్వం ప్రత్యేక వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సహకరిస్తోందని, మైనర్ బాలికకు న్యాయం జరిగేలా వెంటనే బండి భగీరథను అరెస్ట్ చేసి సిట్ విచారణకు హాజరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


## లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

**రాయికల్- మీడియా టుడే-మే 15:**
రాయికల్ మండలానికి చెందిన ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్ 2025-26 సం.నకు బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 18న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగునని ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయబడునని తెలిపారు. కావున దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని కోరారు.

## గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**- పుస్తక ప్రదర్శన ప్రారంభం.. పాఠకులకు ఘన సన్మానం**

**- గ్రూప్స్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్ష**




**ఉప్పల్, మే 15 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక విద్యా వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవంలో చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత పాల్గొన్నారు.మే 11 నుండి 17 వరకు జరుగుతున్న వార్షికోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ పాఠకులను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ ఉప్పల్ బీరప్పగడ్డ ప్రాంతంలోని జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## శనిగరం గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన డి సి పి కుషాల్కర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 15 :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయోఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, ఇట్టి ప్రారంభం మహోత్సవ వేడుకలకు సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డిసిపి కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని. ప్రధాన కూడళ్లు బస్‌స్టేషన్, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా,రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీను,కోహెడ ఎస్సై అభిలాష్, గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహిళలు పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడి మృతి



**రాయికల్-మీడియా టుడే-మే 15:**
రాయికల్ పెద్ద చెరువులో ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన సందెల శేఖర్(38) హమలి పని చేస్తూ జీవనం సాగించేవాడు. శుక్రవారం మిత్రులతో కలిసి చెరువు కట్టపై ఉండగా... శేఖర్ ఈత కొరకు చెరువులో దిగి గల్లంతయ్యాడు. మిగిలిన వారు పోలీసులకు సమాచారం అందించగా...సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈతగాళ్ల సహాయంతో మృతదేహన్ని చెరువు నుండి బయటకు తీశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103